**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

# COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

# ప్రజాశక్తి

Vol. 7, no. 17

(Oct. 24, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 7, no. 17

(Oct. 24, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Roja Muthiah Research Library
3rd Cross Road, C P T Campus,
Taramani, Chennai - 600 113, India.

Reqd. No M. 4486 0-2-0

# ప్రజాశక్తి

సంపుటి 7 బుధవారం 24—10—45 సంచిక 17

## దినపత్రికకు
## అనుమతి వచ్చింది

ఈ శుభవార్త సందర్భంలో 20-10-45 సాయంత్రం గం. 5-30 కు ఢిల్లీనుంచి 'ప్రజాశక్తి' ప్రతినిధి కామ్రేడ్ కంఠంపాటి జూనియర్ టెలిగ్రాం ఇచ్చారు.

దినపత్రిక [illegible] వారంతా వెంటనే తమ తమ వాగ్దానాలను నెరవేర్చాలని కోరుతున్నాం.

### ఆంధ్ర కాంగ్రెసునాయకుల సమావేశం

# ప్రజాకార్యక్రమం శూన్యం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం 1942లో [illegible] తర్వాత, మొన్న 14 వ తేదీన బెజవాడ [illegible] సమావేశమైంది. 110 మంది [illegible] కాంగ్రెసు సభ్యులూ, [illegible] సమావేశానికి వచ్చారు. ప్రకాశం పంతులుగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు ప్రారంభోపన్యాసంలో "ఆంధ్రపత్రిక" మీద ధ్వజమెత్తారు. వల్లభాయిపటేల్ [illegible] "ఆంధ్రపత్రిక" [illegible] బొమ్మలతో సహా ప్రాముఖ్యంగా వార్తలు ప్రకటించింది. ఇదంతా శుద్ధ అబద్ధమన్నారు ప్రకాశంగారు. "అసలు సంగతి ఏమిటో తెలుసుకుందామని నేను వల్లభాయికి ఉత్తరం రాశాను. నిన్ననే జవాబువచ్చింది. ఆ ప్రకటనయందలి విషయాన్ని గురించి తన కేమీ తెలియదని పటేలు తెలియజేశారు. ఆ వార్తలన్నీ బుద్ధితక్కువగాను, కుటిలత్వంతోను, వ్రాసిన అబద్ధపు రిపోర్టులని ఆయన ఖండించారు. (Most stupid and mischievous reports)" ఆంధ్రపత్రిక ఇలాంటి తప్పుడు రిపోర్టులు అనేకం ప్రకటిస్తోందని ప్రకాశంగారు గర్హించారు.

### వార్తాపత్రికల అబద్ధపు రిపోర్టులు

"వార్తాపత్రికలు పక్షపాతం వహించి అబద్ధపు రిపోర్టులు, వంకరటింకర వ్యాఖ్యానాలు చేయడం ఎక్కడికి దారితీస్తోందో నేను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. సామాన్య వార్తలు ప్రచురించడంలోకూడ "ఆంధ్రపత్రిక" వారు కక్షలు వదలిపెట్టి, "స్కూపు" ల పేరుతో నిరాధారమైనవార్తలు ప్రచురించి, ఆంధ్రప్రజలకు, పత్రికా సాంప్రదాయానికి ఎంత అపచారం చేస్తున్నారో స్పష్టమైంది. రాజాజీ ఎలాగూ తిరిగి మద్రాసుప్రధాని కాడనీ, ఆయన స్థానంలో డాక్టరు పట్టాభికి ప్రచారం చెయ్యాలనీ "ఆంధ్రపత్రిక" ఉబలాట పడివుండాలి. ఆ ఉబలాటంలో సత్యాసత్యాలను మాత్రం లక్ష్యం చేయలేదు.

ప్రకాశంగారు ఇంకా ఇలాఅన్నారు: "పత్రికలలో మన కాంగ్రెసు ప్రకటనలకు తగినస్థలం ఇవ్వటంలేదు వ్యతిరేకుల ప్రచారానికి మాత్రం పేజీలకు పేజీలు ఇస్తున్నారు."

ఫేరు విడుదలై వచ్చినప్పటినుంచి యిస్తూవున్న ఉపన్యాసాల్నిబట్టి, చేసే ప్రకటనల్నిబట్టి చూస్తే, "వ్యతిరేకులు" అనే శబ్దానికి అర్థం కమ్యూనిస్టులు, ఖులాభాయి, రాజాజీలు తప్ప మరొకరు కాదని ఎవరికైనా స్ఫురిస్తుంది. కమ్యూనిస్టులవల్ల తెలుగు పత్రికలన్నీ చూపే [illegible] చేసే నీచపు ప్రచారం జగద్విదితం. ప్రకాశంగారు యిలా పత్రికలన్నింటిమీద దండయాత్ర చేయడంలో ఉద్దేశం ఏమై ఉంటుంది? తమతో కొద్దోగొప్పో అభిప్రాయ భేదాలున్నవారికి పత్రికలు ఏమాత్రం స్థానం ఇవ్వకూడదనిప్రకాశం గారి ఉద్దేశమన్నమాట! [illegible] స్వాతంత్ర్యం పట్లపంతులుగారికిఎంత గౌరవభావం ఉందో నాకు బోధపడింది.

మా విలేఖరి

### కమ్యూనిస్టుల డిపాజిట్లు

"ఇన్నాళ్లూ (శాము జైళ్లలో [illegible] రోజులలో) మనకు శత్రువుగా ఉంది. ద్రోహం చేసిన వారికి ఎన్నికలలో నామరూపాలు లేకుండా చెయ్యాలి కమ్యూనిస్టులకు డిపాజిట్లు పోవాలి." అని సెలవిచ్చారు ప్రకాశం గారు.

వీరి అనుచరబృందం బెజవాడవంటిచోట్ల దొంగపేరాలు తెచ్చి, దొంగ సంతకాలు చేయించి, వోటర్లుగా చేర్పిస్తూండే, వారిని అధికారులు పట్టుకొని కేసు పెట్టడానికి సిద్ధముగా వున్నారు. ఇలాంటి పద్ధతులవల్లనే కాబోలు ప్రకాశంపంతులుగారు కమ్యూనిస్టులకు డిపాజిట్లు రాకుండా చేయడం!

ఇది పంతులుగారి కమ్యూనిస్టు వ్యతిరేకతను తెలియపరుస్తుంది. ప్రజాభిప్రాయాన్ని మాత్రంకాదు. ఈమూడేళ్లనుంచి కమ్యూనిస్టులు 3 లక్షల సభ్యత్వం గల రైతుపుద్యమాన్ని నిర్మించారు. బలమైన విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక సంఘాలను నిర్మించారు. నిష్పాక్షికంగా ఆలోచించేవారందరు కమ్యూనిస్టుల రాజకీయ పంథాయే సరియైనదని గుర్తించారు. మీరు డిపాజిట్లు పొమ్మంటే పోవు ఏపార్టీ ఐనా, ఆపార్టీ ప్రజలకు చేసే సేవ, దేశస్వాతంత్ర్యంకొరకు ఇచ్చే కార్యక్రమం ద్వారానే బలపడుతుంది. ఎన్నికలే నిర్ణయించుతాయి. తొందరెందుకు?

తరవాత రాష్ట్ర సంఘంలో ఖాళీపడ్డ స్థానాలను భర్తీచేసే విషయం చర్చకు వచ్చింది. 1941 లో వ్యక్తిసత్యాగ్రహం చేయనివారిని తొలగించి, ఆ స్థానాల్లో 1942 ఆగస్టు ఉద్యమంలో పాల్గొన్న వారిని కో-అప్టు చేసుకోవాలని మొన్న బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ తీర్మానించింది. అలా ఆంధ్రరాష్ట్ర సంఘంలో 80 స్థానాలను భర్తీ చేయవలసి ఉంది.

### రంగా పన్నాగం

ఈ తీర్మానాన్ని అవకాశంగా తీసుకొని రంగా తన అనుచరవర్గాన్ని సాధ్యమైనంతమందిని రాష్ట్ర కమిటీలో ఇరికించటానికి పన్నాగం ప్రారంభించాడు. 1941 వ్యక్తిసత్యాగ్రహంలో పాల్గొనని వారు కూడా తనవారు కొందరు అదివరకే కమిటీలో ఉన్నారు. వీరిని అలాగేఉంచి, 1942 లో విధ్వంసక కార్యక్రమం సాగించిన తన వారిని కొందరిని అదనంగా చేర్పించ జూచారు ఈ ఉద్దేశంతోనే.

"వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొనలేక, 42 ఉద్యమంలోపాల్గొన్నవారిని తొలగించకుండా అలాగేవుంచి, మిగిలిన స్థానాలను మాత్రమే భర్తీ చేయ" మని సూచించారు. గొట్టిపాటి బ్రహ్మయ్యగారు కూడా దీనిని బలపరచారు.

రంగాగారి సూచనను అంగీకరిస్తే, వ్యక్తి సత్యాగ్రహంలోపాల్గొనకుండా ఆగస్టు ఉద్యమ సందర్భములో డిటెయిన్ చేయబడ్డ కమ్యూనిస్టులకుకూడ రాష్ట్ర సంఘంలో స్థానంవస్తుంది సుమా! వల్లకాదు! అన్నారొకరు.

ఖాళీపడ్డ స్థానాలను వివిధ గ్రూపులవారు పంచుకోడానికి చేసిన ప్రయత్నాలతో సమావేశమంతా గందరగోళమయింది. అధ్యక్షులు సభ్యుల్ని ముదలించవలసివచ్చింది. "సభకు వచ్చిన వారందరికి అవకాశం కల్పించడము కోసమే కో-అప్టు చేసుకొనే విషయంలో ఇలా రూల్సుమార్చాం. (ఏ ఐ సి సి తీర్మానం) నా అజ్ఞానంవల్ల రూల్సు వివరాలు నాకు తెలియవు." అన్నారు ప్రకాశంగారు. పట్టాభిగారు "అంతే, అంతే" అన్నారు. అనగా, రూల్సు అందుకే మార్చబడ్డాయని వారి భావం. కాని, ప్రకాశంగారు చర్రునలేచి, "నిజమే! నాకు అజ్ఞానమే వుంది. ఇలాంటి అజ్ఞాన స్థితిలోనే మూడేళ్ళనుంచి ఉన్నాను. అలాంటి అజ్ఞానినే యిక్కడ కూర్చోపెట్టారు." అంటూ రెండు విసురులు విసిరారు. వీరియిద్దరి మధ్య అదివరకు ఏమిజరిగిందో నాకప్పుడు తెలియదు. వర్కింగ్ కమిటీ సమావేశంలో కొందరు ప్రముఖులు యీ మధ్య ఆంధ్రదేశ సంచారములో వసూలు చేసిన సొమ్మును గురించి వివరాలకై కొందరు ఒత్తిడి చేస్తున్నట్లూ, అది పొంతనికేగాని కాంగ్రెసుకు కాదని వారు జవాబు చెప్పినట్లూ, దానిమీద కేసులాటలు జరిగినట్లూ నాకు తరువాత తెలిసింది.

చివరకు ఆ. రా. కాంగ్రెసు కమిటీ తీర్మానం ప్రకారమే ఖాళీపడ్డస్థానాలు భర్తీ చేయాలని నిర్ణయించారు.

### కడుపు చించుకుంటే కాళ్ళమీదే!

సత్తెనపల్లి [illegible] గారిని కో-అప్టు చేసుకోవలసిందిగా ఒక సూచన వచ్చింది. ఆయన '42 ఉద్యమంలో పాల్గొనలేదన్నారు ఒకరు. "కాదు—ఆయన్ని '42లో నల్ల జైలులో పెట్టా"రన్నారు ఇంకొకరు. అప్పుడు కళావెంకట్రావుగారు "42లో ఆయన ఏంచేశాడు?" అని ప్రశ్నించారు.

"మీరిచ్చిందే చేశాడు" అని ప్రతిపాదించినవారు జవాబు చెప్పారు.

"ఏంచేశాడంటే, ఆలా అంటారేమిటి?" అన్నారు వెంకట్రావుగారు.

"మీరిచ్చిందేదో చెబితే, ఆయన ఏమి చేశాడో చెబుతాను" అన్నాడాయన.

సభలో ఒక పెద్దపిడుగు పడినట్లయింది. అవునుమరి! కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుందిగా—కార్యక్రమమేమిటో చెప్పడానికి కళావారికి నోరు రాలేదు! చేసిన పనేమిటో చెప్పడానికి పై వ్యక్తికి జంకు! అందుకని ఒకళ్ళనొకరు రెట్టించుకోవడంతో సరిపోయింది. చివరకు, పాపం రామదాసుగారి పేరు చేర్చబడలేదు! ఈ ఒక్క ఘటనను బట్టి, కాంగ్రెసు నాయకత్వం ఎలా పరస్పర వైరుధ్యాలతో కూడుకున్న విధానంతో నడుస్తోందో ప్రత్యక్షంగా చూడగలిగాను.

### పార్లమెంటరీబోర్డు ఎన్నిక

ఆటు తర్వాత రాష్ట్ర పార్లమెంటరీబోర్డు ఎన్నిక విషయం చర్చకువచ్చింది వర్కింగు కమిటీవారు పార్లమెంటరీ బోర్డులో 9స్థానాలుండాలని నిర్ణయించి, యీ క్రింది వారిని సిఫార్సుచేశారు.

(1) టంగుటూరు ప్రకాశంగారు (2) కళా వెంకట్రావుగారు (3) డాక్టరు పట్టాభిగారు (4) మల్లిపూడి పళ్ళంరాజుగారు (5) బెజవాడ గోపాలరెడ్డిగారు (6) నీలం సంజీవరెడ్డిగారు (7) కడప కోటిరెడ్డిగారు (8) వేముల కూర్మయ్యగారు (9) కల్లూరి చంద్రమౌళిగారు.

గండవరపు హనుమారెడ్డిగారు (నెల్లూరు జిల్లా) లేని వర్కింగ్

(మిగతా 2వ పేజీలో)

Microfilmed from photocopy

## "గెలుస్తే నాది - ఓడితే నీది"

(1 వ పేజీ తరువాయి) కమిటీమెంబర్లు గూడుపుఠాణీ చేశారనీ, తమ కనుకూలమైనవాళ్ళనే పార్లమెంటరీ బోర్డులో వేసుకున్నారనీ, అందుచేత దగా, మోసం, పక్షపాతం జరగకుండా ఉండాలంటే వర్కింగుకమిటీ సభ్యులు పార్లమెంటరీబోర్డులో ఉండరాదనీ తీర్మానం తెచ్చారు. కాని యీ తీర్మానం నిబంధనలకు వ్యతిరేకమని "రూలౌట్" చేశారు.

రహిమాన్‌ఖాన్ మాట్లాడుతూ ముస్లింలకూ, స్త్రీలకూ, పార్లమెంటరీబోర్డులో ప్రాతినిధ్యమివ్వాలన్నారు. షేక్ గాలిబ్‌సాహెబ్ (గుంటూరు) మాట్లాడుతూ జాతీయ ముస్లిముల సమావేశంలో వేరేబోర్డు ఏర్పాటుచేస్తామని, అది ఈ పార్లమెంటరీబోర్డు వాళ్ళతో సంప్రదిస్తుందనీ, అంచేత ముస్లిం సభ్యుడు బోర్డులో ఉండనక్కరలేదని అన్నాడు.

రహిమాన్‌ఖాన్, గాలిబ్ సాహెబుగారల మధ్య ఘర్షణ ప్రారంభమైంది 'నీవు నమక్ హరాం' అంటే 'నీవు నమక్‌హరాం' (విశ్వాస ఘాతకుడు) అంటూ తిట్టుకోవటం మొదలెట్టారు.

స్త్రీలకు ప్రాతినిధ్యంఅక్కరలేదని వల్లభనేని సీతామహాలక్ష్మిగారు కార్యదర్శిచే చెప్పించారు.

రంగా మాట్లాడుతూ, "జాతీయ ముస్లింలకు మరోబోర్డుఉండటం అర్థంలేదు; అంతమాత్రంచేత వాళ్ళను కాంగ్రెసు బయటికి తొయ్యంటామా?" అంటూ పైకి అల్పసంఖ్యాకుల తరఫున మాట్లాడినట్లు మాట్లాడి, తన అనుచరవర్గంలో ఒకరైన రహిమాన్‌ఖాన్‌ని సమర్థించారు.

కల్లూరి సుబ్బారావుగారు దాన్ని వ్యతిరేకించారు. కాంగ్రెసు అధ్యక్షుడే ముస్లిం అయినప్పుడు పార్లమెంటరీ బోర్డులో ముస్లిం ప్రతినిధి లేడని ఎవరంటారు? అని వేదాంతం మాట్లాడారు.

### జాతీయ ముస్లింపట్ల వింతవైఖరి

ఈ సందర్భంలో ప్రకాశంపంతులుగారు పలికిన పలుకులు గమనార్హం. ఆయన ఇలాచెప్పారు: "కొంతమంది ఆంధ్రాముస్లింలతో కలసి నేను ఆజాతో మాట్లాడాను. వాతావరణం బాగుంది. కాంగ్రెసు అభ్యర్థులు గెలిచేటట్లుంటేనే కాంగ్రెసుపేరుతో అభ్యర్థుల్ని నిలబెట్టమన్నారాయన. లేకపోతే, జాతీయ ముస్లిములకు వేరేపార్లమెంటరీబోర్డును ఏర్పాటుచేసి, అభ్యర్థుల్ని నిలబెట్టమన్నారు. ప్రచారానికి మనుష్యుల్ని పంపుతానన్నారు. అంచేత, మనరాష్ట్రంలో వేరే జాతీయ ముస్లింలకు పార్లమెంటరీ బోర్డును యేర్పాటు చేస్తున్నాం. అందువల్ల యిప్పుడు దీనిలో వారికి ప్రాతినిధ్యం అనవసరం."

నేనాశ్చర్యపోయాను. గెల్చేమాటుంటే కాంగ్రెసు పేరుతోను - లేకుంటే వేరేజాతీయముస్లింబోర్డు పేరుతోను! సహాయంమాత్రం చేస్తారట జాతీయముస్లింలకు!! ఆజాద్ కూడా నిజంగా దీనికి సమ్మతించి యున్నట్లయితే, ముస్లిం స్థానాలలో ముస్లింలీగ్ అభ్యర్థుల పోటీ ఎంత బలంగా ఉంటుందో కాంగ్రెసునాయకులు గుర్తించారన్నమాట!

చివరకు, పార్లమెంటరీ బోర్డులో ఇక యెవరూ ఉండనవసరం లేదని మెజారిటీ సభ్యులు తీర్మానించారు.

తరవాత కళా వెంకట్రావుగారు గత 8 సంవత్సరాల కాంగ్రెసు కార్యకలాపాలను గురించి మూడు నిమిషాలలో రిపోర్టు ఇచ్చారు. 1942 ఉద్యమంలో 810 మంది డిటెన్యూలుగాను, 1710 మంది అరెస్టు - మొత్తం 2520 మంది జైళ్లకు వెళ్లారన్నారు.

ఆదాయ వ్యయాలనుగూర్చి ఇలాచెప్పారు: ఎన్నికలకోసం మొత్తం 30 వేల రూపాయలు ఖర్చవుతుంది ఇందులో 3000 సెంట్రల్ అసెంబ్లీకి నిలబడదలచిన వారి దరఖాస్తులవల్ల వచ్చాయి. 10,000 రూపాయలు రాష్ట్ర అసెంబ్లీకి నిలబడదలచినవారి వద్ద వస్తాయి మరో 15,000 జిల్లాబోర్డు అభ్యర్థులవల్ల వస్తాయి.

కాంగ్రెసు ప్రచారకులకిచ్చే అలవెన్సులకై లక్ష యాభై వేల రూపాయలు ఐదేళ్ళలో సమకూర్చాలన్నారు. ఏప్రిల్ నెల నుంచీ కాంగ్రెసు మంత్రివర్గాలు వస్తాయి గనుక, అప్పుడు ధనం యెక్కువగా వచ్చే మార్గాలుంటాయన్నారు!!

కాబట్టి, ప్రజలవద్ద మాత్రం కాంగ్రెసు పేరుతో ధనం వసూలుచేయనవసరం ఉండదని గర్వంగా చెప్పారు!

### రాజకీయ తీర్మానం

తరవాత వెంకట్రావుగారు రాజకీయతీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆగస్టు ఘటనలలో ప్రాణాలర్పించిన ఆంధ్ర వీరులకు జోహారు లర్పించారు. ఉద్యమంలో పాల్గొని అనేక బాధలుపడ్డ నిరపరాధులగు విద్యార్థుల్నీ, రైతుల్నీ, కార్మికుల్నీ, అభినందించారు. (తరవాత "నిరపరాధులైన" అనే శబ్దాన్ని తొలగించాలని కాశేశ్వరరావుగారొక సవరణతెస్తే, దాన్ని అంగీకరించారు)

రెండవభాగంలో, కాంగ్రెసువారు జైల్లో ఉన్న యీమూడేళ్లలోనూ కొందరువ్యక్తులూ - పార్టీలూ బయల్దేరి కాంగ్రెసుకు ద్రోహం చేశారనీ, అలాంటివారి చర్యలను ఖండిస్తూ తీర్మానించారు. మూడవభాగంలో రాబోవు ఎన్నికలలో కాంగ్రెసుకు జయం చేకూర్చవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

తీర్మానాన్ని బలపరుస్తూ డాక్టరు పట్టాభి సిమ్లా సమావేశాన్ని గురించి, తర్వాత ఘటనలను గురించీ అరగంటసేపుఉపన్యసించారు. క్రిప్సు ప్రతిపాదనల నాడు జరిగినట్లే వేవెల్ సంప్రదింపుల నాడు కూడా జరిగిందన్నారు. బ్రిటిష్ ఎన్నికల పర్వం గడుస్తున్నదాకా అదొక నాటకమన్నారు. బ్రిటిష్ ఎన్నికలు అయిపోగానే, ఇక్కడ సిమ్లాలో కూడా బండి నడవటం ఆగిపోయిందన్నారు. "దీన్నిబట్టి, మనల నౌకాభ్రమ ప్రమాదంలో పడవేసినట్టు స్పష్టమవుతోంది. అంచాత, వేవెల్ నమ్మకస్తుడని గానీ, నిజాయితీ గలవాడని గానీ, అనుకోకూడదు"అన్నారు.

పట్టాభిగారు సిమ్లా సమావేశంనుంచి రాగానే బెజవాడ ఖాదీ ప్రదర్శనంలో ఇచ్చిన ఉపన్యాసానికీ - దీనికీ ఎంతో భేదం కనపడింది నాకు. ఒకటి రెండు నెల్లలో వైస్రాయి కాంగ్రెసుతో రాజీ చేసుకుంటాడని బెజవాడ సభలో పట్టాభిగారు చెప్పారు. మిగతా ఉపన్యాసకులు కూడా "వేవెల్ పెద్ద మనిషి"అని స్తోత్రపాఠాలు కురిపించారు. ఇప్పటికైనా పట్టాభిగారు వేవెల్ "నిజాయితీ"ని తెలుసుకున్నందుకు సంతోషించాను.

పట్టాభిగారు ఈ విషయాలు చెపుతుంటే మా పార్టీ కార్యదర్శి పి. సి. జోషి సిమ్లా సమావేశం సందర్భంలో చెప్పిన మాటలు గుర్తుకువచ్చాయి. "మీరు వేవెల్‌ను దేవుణ్ణి చేస్తున్నారు. ఆయన ఇష్టం వచ్చినట్లు చేయమని అంటున్నారు. కాని వేవెల్ సామ్రాజ్యవాదుల ఏజంటుఅని గుర్తుపెట్టుకోండి. అచ్ఛా యిక దయచేయండి, బ్రిటిష్‌ఎన్నికలు అయిపోయాయి అని వేవెల్ అంటాడు" అని జోషీ చెప్పాడు. ఈనాటికి పట్టాభిగారు వేవెల్ నిజాయితీని తెలుసుకున్నందుకు సంతోషించవలసిందే. కాని ఏమి ఉపయోగం? మళ్ళా లీగుమీద యుద్ధం, వేవెల్‌వైపుచూపు. ఫలితం బానిసత్వం. ప్రజా పరిషత్తు నిర్మాణం విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం యిటీవలచేసిన ప్రకటన క్రిప్సు ప్రతిపాదనకంటె కూడా ఎలా లోపభూయిష్టంగా ఉందో ఎత్తిచూపారు. తన ఉపన్యాసాన్ని యిలా ముగించారు:

"ఆంధ్రరాష్ట్రంలో క్రిందటిసారి రెండు సీట్లు మాత్రమే కాంగ్రెసుకు రాకుండా పోయాయి. ఈసారి అవి కూడా రావాలి. ఇప్పుడు దేశంలో రెండేపార్టీలున్నాయి. ఒకటి కాంగ్రెసు రెండవది బ్రిటిషు ఈ మధ్యలో ఎన్నిపార్టీలున్నా, అవన్నీ బ్రిటిషువాళ్ళలో అంతర్భాగాలే. వాటిద్వారా స్వరాజ్యంరాదు. క్రిందటిసారి హరిజన స్థానాల్లో 30 కి 27 కాంగ్రెసుకి వచ్చాయి. ఈసారి అన్నీరావాలి. ముస్లిం స్థానాలలో కాంగ్రెసుకి ఏదెనిమిది వచ్చాయి. ఈసారి అన్నీ కాంగ్రెసుకే రావాలి. అందుచేత, మార్చి 31 వరకూ అహోరాత్రాలు పనిచేసి కాంగ్రెసును గెలిపించాలి."

సోదరరాజకీయపార్టీల అస్తిత్వాన్ని పాత్రను గుర్తించకపోవడం కేవలం గ్రుడ్డితనం. ఒక ప్రక్క స్వాతంత్ర్యం, ప్రజాస్వామికమూ కావాలంటూ ఉపన్యాసాలిస్తూ, దేశస్వాతంత్ర్యం కొరకు పోరాడే ముస్లింలీగు, కమ్యూనిస్టు పార్టీలను బ్రిటిషు ప్రభుత్వంలో అంతర్భాగాలని చెప్పడం పచ్చి ఫాసిస్టుపద్ధతి తప్ప మరొకటికాదు. ఈగర్వమువల్లనే స్వాతంత్ర్య శక్తులను కలుపుకోకుండా వేవెల్ వైపు చూస్తున్నారు. క్రిప్సు రాయబారాలలోను, సిమ్లా సమావేశంలోను సోదర ముస్లిం లీగును కలుపుకోలేక పోవడంవల్లనే సామ్రాజ్యవాదులు తమ ఇష్టంవచ్చినట్లు ఆటలాడారన్న సంగతి మరచిపోయారు.

మొత్తంమీద చూస్తే, యీ సమావేశం ఆంధ్రప్రజానీకం ఆశించిన ఆర్థిక, రాజకీయ సమస్యలపై కార్యక్రమం ఇవ్వలేకపోయింది. యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యలను కాంగ్రెసుమంత్రివర్గం యెలా పరిష్కరించబోయేదీ సూచనలైనా యివ్వలేదు. వేలాది కార్మికుల నిరుద్యోగసమస్య, జమీందారీ రైతుల సమస్య, విద్యావిధానంలో మార్పులు, ఆంధ్రరాష్ట్ర సమస్య — మొదలైనవెన్నో పరిష్కరించబడవలసి ఉన్నాయి. వాటిపట్ల రాష్ట్రకాంగ్రెసుసంఘం తన వైఖరిని ప్రకటించలేదు. కేవలం ఆగస్టు ఉద్యమాన్ని స్తుతించడం, దాన్ని వ్యతిరేకించినవారిని దుమ్మెత్తిపోయడం — మాత్రమే జరిగింది.

## దినపత్రిక

ప్రజలశక్తి ప్రజాశక్తి

ప్రజాశక్తి దినపత్రిక
మనపత్రిక జనపత్రిక
వచ్చిందిక దేశానికి
ఇస్తుందిక నలుమూలల
పస్తుండే ప్రజలకొరకు
చైతన్యపు భవితవ్యపు
మహోజ్వల సందేశం

కార్మిక కర్షక పీడితజాతుల
హక్కులకొరకై అండగ నిలచి
విశాలాంధ్ర ప్రజాస్వామ్యం
విస్తరింపగా వవిస్తరింపగా
సంపూర్ణ స్వాతంత్ర్యము
సమకూర్చగ వచ్చిందిక
దేశానికి ప్రజలశక్తి
ప్రజాశక్తి దినపత్రిక

రెక్కలశ్రమయు పిక్కలబలము
దొక్కకు చేరక దిక్కుమొగంబున
దిక్కులగానక దృక్కులనిలిపే
శ్రామికజాతి శ్రమఫలితాన్ని
దోచుకుపోయే దొంగలబట్టి
దండనచేసే ప్రజలశక్తి
ప్రజలశక్తి ప్రజాశక్తి
వచ్చిందిక దేశానికి

పస్తులకొరకు శిస్తులకొరకు
ఆకలిచేసిన మంటలకొరకు
జీవితమంతా హోరతిబట్టి
దైవంచేసిన కర్మని కుమిలే
దారులుతప్పే పామరజాతికి
నూతనజ్యోతిని కలిగించేసీ
జాతకచక్రం దిద్దుటకొరకై
వచ్చిందిక ప్రజలశక్తి
ప్రజాశక్తి దినపత్రిక.

మోసకారుల మేలిముసుగుల
నిజవేషంబుల రుజావుచేసీ
సత్యంపేరిట అసత్యమాడే
సామంతుల శ్రీమంతుల
బూటకాలన్నీ పరకాయించి
రంగుల మార్చిన మొఖాలనన్నీ
ఫొటోలందీసి పటాలగట్టి
ప్రపంచమంతా చాటుటకొరకై
వచ్చిందిక దినపత్రిక
ప్రజలశక్తి ప్రజలశక్తి
ప్రజాశక్తి దినపత్రిక.

వచ్చే యెన్నిక సమరంలోపల
కాంగ్రెసు లీగులు కమ్యూనిస్టుల
కలయికవలనే కలతలు తొలిగి
సముజ్వలాంధ్ర ప్రజాస్వామ్యమట
నిర్మితమౌనని, నిశ్చయమౌనని
ఋజుమార్గంబున రుజావుచేసే
ప్రజలశక్తి ప్రజాశక్తి
ప్రజాశక్తి దినపత్రిక
వచ్చిందిక దేశానికి.

దినపత్రిక నిలబెట్టగ
ధనరూపము జనరూపము
రకరకాల రూపంబులతో
ఓపినకొలదీ పుడుకాశక్తిగ
తోచినసాయం చేయుటకొరకై
కార్మిక కర్షక యువజనులంతా
మహిళామణులు అందరు గలసి
ముందుకునడచి తొందరలోనే
లక్షధనమును సమీకరించి
ప్రజలశక్తి ప్రజలశక్తి
ప్రజాశక్తి నవశక్తిని
బలపరచగ సాగిరండి.

— నాగభైరవ శివరామకృష్ణయ్య

## తుపాను బీభత్సం

18-10-45 వ తేదీన ఆంధ్రదేశంలో వచ్చిన తుపాను విపరీతమైన నష్టాన్ని కలుగజేసింది ఇండ్లకూ, పైర్లకూ, తోటలకూ, అంతటిలో చెప్పుట కసాధ్యమైనంత నష్టం వాటిల్లింది. డెల్టాలలో వరిపైరు పాలుపోసుకునే తరుణంలో ఈ తుపాను రావటంవల్ల పైరు విపరీతంగా చెడిపోయింది. పొట్టలమీద వున్నవాటికి కూడ పొట్టలు పగిలిపోయినవి. భీమవరం తాలూకాలో పరిస్థితులను చూడగా పైరు పూర్తిగా నష్టమైందని తెలుస్తుంది. ఎకరం 1కి 3, 4 బస్తాలు పండుతే ఘనంగాఎంచవచ్చు. తాలూకా మొత్తంపై కోటిరూపాయల నష్టం కల్గివుండవచ్చునని అంచనా వేయబడుతోంది. కొన్నిపైర్లు కూడా తలలు పగిలిపోయి చాలా నష్టం వాటిల్లింది. తోటపైర్లు, పండ్లతోటలు, ఆకుతోటల నష్టం చెప్పనలవికాదు. కంద, బత్తాయి, నారింజ, నిమ్మ తోటలు, చెరుకుతోటలు పడిపోయి, కాయలు రాలిపోయి, కొమ్మలు విరిగి విపరీత నష్టాన్ని పొందినవి. ఆకు తోటలు నామరూపాలు లేకుండా పోయాయి.

ఇండ్ల నష్టం కూడా ఇదే మొత్తమున ఉంది. రాజోలు తాలూకాలో పెంకుటిండ్లలో సగం, తాటాకు ఇండ్లు సర్వం పడిపోయినట్లూ, తాలూకా నానా బీభత్సంగా ఉన్నట్లూ వార్తలు చేరాయి. ఈ విధంగా ఆస్తులకు కల్గిన నష్టాన్ని ఆంధ్రదేశం మొత్తంమీద లెక్కించాలంటే వందలకోట్లలో చెప్పవలసి వుంటుంది.

ధనరూపంలో చూచుటకన్న ఆంధ్ర ప్రజాజీవితంలో యీ తుపాను ఎంత నష్టాన్ని, కష్టాన్ని కలుగజేస్తుందో మనం గుర్తించాలసియుంది. ఉత్తరవిశాఖ, గోదావరిజిల్లాలోని నగర ఖండములలో ఇప్పటికే ఆహారపరిస్థితి తీవ్రంగా ఉండటం, నగరఖండంలో బియ్యం చిన్నబస్తా 19రు85/- వరకూ ఇంతకు ముందు అమ్ముతూ ఉండటం తెలిసినదే. ఈ తుపానువల్ల ఉన్న కాస్తధాన్యం మార్కెట్టుకు రావటం ఆగిపోయింది. ఇది ఇట్లా వుండగా, పంటలింత విశేషంగా నష్టపడటంవల్ల ముందు సంవత్సరం ఆహారపరిస్థితి ఎట్లా వుంటుందో ఊహించవచ్చు. కొరత ప్రాంతాలేగాక, డెల్టాప్రాంతాలు కూడా వచ్చేసంవత్సరం భోజనం విషయంలో తీవ్ర కష్టాలకు గురికావలసి వస్తుంది. ఉత్తరవిశాఖ, సెంట్రల్ డెల్టా, రాయలసీమ ప్రాంతాలలో తిరిగి కరవు రావచ్చు. తోటల యజమానులు త్వరలో కోల్కొలేనంతనష్టాన్ని భరించవలసి యుంటుంది. ఇండ్లు మొదలైనవి బాగుచేయించుకొనటానికి ఏమేమి బాధలుపడాలో దేవునకే ఎరుక.

కాబట్టి ఆంధ్రదేశంలో ప్రజాశ్రేయస్సుకోరేవారందరూ తుపాను బాధానివారణకై సర్వశక్తులనూ కేంద్రీకరించి పనిచేయవలసినదిగా కోరుచున్నాము. పడిపోయిన ఇండ్లను, పాకలనూ తిరిగి నిర్మించుకొనుటకై బీదలకు సహాయం చేయాలి. వ్యవసాయ కూలీలకు రైతులు తమ భూములలోని తాళ్ల మొదలైనవి ఇచ్చి సాయంచేయాలి. పంటనష్టం దామాషాన కవుళ్ళు తగ్గించాలి. పంట నష్టం సరియగు అంచనాలు తయారుచేసి, రెమీషన్లకై ఆందోళన చెయ్యాలి. ప్రభుత్వం, ముందు రాబోవు క్లిష్ట పరిస్థితుల నెదుర్కొనుటకై ఇప్పటినుండీ సరియగు ప్లాను ప్రకారం వ్యవహరించాలి. మిగులు ధాన్యాన్ని అంతటినీ సేకరించాలి. వెంటనే నగరఖండముకు కనీసం 15000 బస్తాల బియ్యమునైనా పంపే ఏర్పాట్లు గావించాలి.

రైతు సంఘ వర్కర్లూ, కమ్యూనిస్టు పార్టీ సభ్యులూ వెంటనే క్రింది కార్యక్రమమునకు పూనుకోవలసినదిగా కోరుతున్నాం. పంట నష్టం అంచనాల విషయంలో రెవిన్యూ అధికారులు చాలా అక్రమాలు గావిస్తారు. ఆ విషయంలో జాగరూకతవహించి, సరియగు అంచనాలను పంపునట్లు చూడాలి. ఇండ్లు, చెట్లు కూలిపోయి గ్రామ ఆరోగ్యమునకు భంగం వాటిల్లుచోట్ల వాటిని చక్కజేయుటకూ, తొలగించుటకూ పూనుకోవాలి. స్థానికంగా ఏవిధమైన రిలీఫు అవసరమో యోచించి అందులకై పూర్తిగా కృషిచేయవలసినదిగా హెచ్చరించుచున్నాము.

## ఎన్నికలు - అవాంతరాలు

భవిష్యత్ రాజ్యాంగ నిర్మాణసభకు సభ్యుల్ని ఇప్పుడేర్పడబోయే శాసనసభల్లోనుంచే ఎన్నుకుంటారు - ఇదీ వేవెల్‌ప్లాను. ఇప్పుడు జరగబోయే ఎన్నికలు ఎంతప్రధానమైనవో దీనిబట్టి తెలుస్తుంది. అయితే సర్వజనీన వయోజన వోటింగుహక్కు లేనప్పుడు స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ నిర్మాణసభకు తగిన ప్రతినిధులెలా ఎన్నుకోబడతారనేది ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం.

కాని, ఈనాడు రాజకీయ నాయకులు ఆలోచిస్తున్నది ఈ విషయాన్ని గురించికాదు. ఎన్నికల్లో ఎదుటివారిని పడగొట్టి తామెలా గెలుపొందడమా అని తంత్రాలు పన్నుతున్నారు. బేరసారాల్లో పైచేయి ఎలా సంపాదించడమా అని ఆలోచనలు సాగిస్తున్నారు. ఇది అధికారంకోసం ప్రాకులాట అవుతుందిగాని, ప్రజాశ్రేయస్సుకోసం రాజకీయాలు నడపడం ఎంతమాత్రం కాదు. దీనివల్ల లాభం పొందేది ఒక్క బ్రిటిష్ సామ్రాజ్యవాదులే.

సర్వజనీన ఓటింగుద్వారాను, శాసనసభలద్వారా కాకుండా నేరుగా ప్రజలచేతను, ఎన్నుకోబడ నటువంటి రాజ్యాంగ నిర్మాణసభ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతుల్లో కీలుబొమ్మగా ఉంటుందేగాని, స్వతంత్ర భారత నిర్మాణానికిగాని, ప్రజా సమస్యల పరిష్కారానికిగాని ఎంతమాత్రం ఉపకరించదనే విషయాన్ని మా పార్టీ ప్రచారం చేస్తుంది.

### ఓటర్ల జాబితాలు

ఈనాడు ఒకవైపు మన రాజకీయ నాయకులు ఒకరివెనుక గొయ్యి వొకరు తవ్వుతున్నారు. మరొకవైపు ప్రజల్లో బలమైన స్థానంగల పార్టీకి దేనికీ ఎన్నికల్లో నెగ్గే అవకాశం లేకుండా చేయాలని చూస్తుంది బ్రిటిషు ప్రభుత్వం.

చూడండి: ఇప్పుడున్న పద్ధతినిబట్టి చూచినా ఓటర్ల జాబితాలు సక్రమంగాలేవు: అవి నాలుగు, ఆరుఏళ్ళనాటివి. ఈ యుద్ధకాలంలో చైతన్యవంతులైన వారికి దీనిప్రకారం ఓటింగుహక్కు లేకుండా పోతూంది. ఈ జాబితాల రివిజను అంతా ఒక ఫార్సు. పంజాబు, బీహారు రాష్ట్రాల్లో ఇది మరీ ఘోరం. అధికారుల తెలివితక్కువకొద్దీ జాబితాలో చేర్చబడని వారెవరయినా, తనపేరు చేర్పించుకోవాలంటే అక్కడ 12 అణాల రుసుము చెల్లించుకోవాలి.

[మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, వారి అనుమతి పొందిన ఉద్యోగస్థులు (రివెన్యూఇన్‌స్పెక్టర్లు వగైరాలు) చాల కొద్ది కేంద్రాలలో మాత్రమే మకాం చేయడంవల్ల అన్ని గ్రామాలవారు, అర్హతగల ప్రతివారు, వోటర్లుగా చేర్చుకోబడలేదు. నిమ్నజాతులవారిపై గ్రామోద్యోగస్తులకు గల ద్వేషంకొద్దీ, చాలమందిని జాబితాలలో చేర్చలేదు. స్త్రీవోటర్లు ఇతర గ్రామాలనుంచి ఎక్కువదూరం నడచి రావలసి వచ్చింది; అందువల్ల చాలమంది స్త్రీలపేర్లు జాబితాలలో చేర్చబడలేదు. ఘోషావున్న స్త్రీలు సహితం బహిరంగంగా వచ్చి ఫారాలపై సంతకాలు చేయాలని నిర్బంధించారు. కార్మిక నియోజకవర్గాలలో కార్మికులిచ్చిన దరఖాస్తు ఫారాలమీద మేనేజింగు ఏజంట్లు చాలాచోట్ల సంతకాలు పెట్టనిరాకరించారు. కొన్నివేలమంది కార్మికులకు యీ విధంగా అర్హతలేకుండా పోయింది]

మా పార్టీ పుట్టింది శ్రమజీవుల్లోనుంచి; వారే మాకు ముఖ్యమైన అండ. కాని ప్రస్తుతం వోటు చేయడానికి నిర్ణయించిన ఆస్తి అర్హతలను బట్టి చూస్తే వీరిలో అత్యధిక సంఖ్యాకులకు వోటు లేకుండా పోతూంది.

మన దేశంలో మా పార్టీ ఒక్కటే కార్మిక వర్గ పార్టీ అన్న సంగతి అందరికీ తెలిసిందే. కాని, కార్మికుల్లో అధిక సంఖ్యాకులకు ఓటింగు హక్కు లేదు. (ఫ్యాక్టరీ కార్మికుల్లో ప్రభుత్వం రికగ్నైజు చేసిన యూనియన్లవారికే వోటింగు హక్కు ఉంది.)

ఇక గ్రామాల్లో భూస్వాములకు ధనిక రైతులకు మధ్య తరగతి రైతుల్లో కొద్ది భాగానికి, మాత్రమే వోటింగు హక్కు ఉంది. గ్రామీణ ప్రజల్లో నూరింట 70-80 వంతయిన వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు చాలా కొద్ది వోట్లు మాత్రమే ఉన్నాయి.

అంటే ప్రజాసేవలో పార్టీ అపారమైన కృషిచేసి బీద రైతులు, వ్యవసాయ కూలీల విశ్వాసాన్నే కాకుండా, పై తరగతి రైతుల సానుభూతి సహకారాలను కూడా చూరగొన్న ప్రదేశాల్లో మాత్రమే మా అభ్యర్థులు గెలవగలరన్న మాట. కాంగ్రెసు, ముస్లింలీగులకు గ్రామాల్లో పలుకుబడికి ఈ పై తరగతి రైతులే పునాది అయినప్పుడు గ్రామసీమల్లో మేము పోటీచేయడమంటే ఈ పార్టీల స్థానాల్లోకి మేము వెళ్ళి పోటీచేయడమే అవుతుందిగాని, వారువచ్చి మా స్థానాల్లో పోటీచేయడం కాదు. అంతే కాకుండా, ఈ ఎన్నికల్లో గ్రామ జనాభాలోని నిజమైన మెజారిటీకి స్థానమేలేదు.

దీనివల్ల స్పష్టమవుతున్న దేమిటి? కొద్దిగావున్న కార్మిక నియోజక వర్గాల్లో తప్ప, తక్కిన స్థానాల్లో ఇతర పార్టీలకు అండగానిలిచే వర్గాల్లోకి చొచ్చుకపోయి విజయం సాధించవలసిన భారం ప్రస్తుత ఎన్నికలవిధానం మా పార్టీపై పెడుతూంది.

### పత్రికల విషయం

అన్నిరాష్ట్రాల్లోను మా పార్టీ పోటీచేస్తుంది. కాని, ఎన్నిసార్లు అర్జీపెట్టుకున్నా ఏభాషలోనూ దినపత్రిక నడుపుకోడానికి ప్రభుత్వం ఇంతవరకు (అక్టోబరు 21) అనుమతియివ్వలేదు. తక్కినపార్టీలను బలపరుస్తూ, మమ్మల్నిగురించి విషప్రచారం సాగించే పత్రికలసంఖ్యను చూస్తే, మావల్ల ప్రభుత్వ వైఖరి ఎంత అక్రమంగా ఉందో స్పష్టమవుతుంది. దినపత్రికల్లో మా పార్టీ కార్యక్రమం గురించి ఒక్కమాటైనా ఉండదు కాని, సంపాదకీయాల్లో మా పార్టీ దేశాన్నొక నరకకూపంలో కూలదోసేస్తుందన్నట్లు విమర్శలు కురిపిస్తున్నాయి.

ఈ వ్యతిరేక ప్రచారాన్నెదుర్కోడానికి మాకున్నవి కొన్ని వారపత్రికలు మాత్రమే. వాటికి కూడా చాలీచాలని కాగితపుసప్లయి! ఈ సప్లయినయినా హెచ్చుచేయమని ఎన్నిసార్లు కోరినా ప్రభుత్వం వీల్లేదంది.

డిటెన్యూలుగా నిర్బంధించిన మా పార్టీసభ్యుల్లో కొందరినే విడుదల చేశారు. చిటగాంగు విప్లవ యోధులైన అనంతసింగ్, గణేశఘోష్; భగత్‌సింగుతోటి యోధులైన శివవర్మ, గయాప్రసాద్, జైదేవ కపూర్, కిశోరీలాల్; వృద్ధసింహం బాబా గురుముఖ్‌సింగ్; కేరళ యోధుడు కె. పి. ఆర్. గోపాలన్ - మొదలైన మా పార్టీ సభ్యులు ఇంకా జైళ్ళలో మగ్గుతూనే ఉన్నారు. వీరు తమ తమ ప్రదేశాల్లోనేకాదు, తమ జన్మభూమిలో ఎక్కడయినాసరే అఖండ విజయం సాధించగల ప్రజాసేవకులు. ప్రభుత్వం వీరిని విడిచిపెట్టడంలేదు. అంతేకాదు, మాపార్టీ ఏపదేళ్ళకొకసారో జైలుకుపోయేవారి పార్టీ కాదు. ప్రజలమధ్య నిలుచొని, ప్రజాశత్రువుల నెదుర్కొనే పార్టీ మాది. ఈకార్యక్రమంలో నిమగ్నులై ఉన్న మా పార్టీసభ్యుల్ని అనేక ప్రాంతాల్లో అధికారులు అరెస్టుచేసి, ఎన్నికలకార్యక్రమంలో పాల్గొనేఅవకాశంలేకుండా చేస్తున్నారనివార్తలు వస్తున్నాయి.

### ప్రజలే పట్టుగొమ్మ

ఇన్ని అవాంతరాలు ఎదుర్కొని మాపార్టీ ఎన్నికల్లో నిలబడుతూంది. స్వతంత్ర పార్టీగా మేము ఎన్నికల్లో పాల్గొనడం ఇదే మొదటిసారి. కరువు పరిస్థితులు దేశాన్ని అల్లకల్లోలంచేసిన రోజుల్లో ప్రజలమధ్య నిలబడి వాటి నెదుర్కోడానికి కృషిచేశాం. తిండిదొంగలను ఎదుర్కొని పోరాడాం. దేశానికి కావలసినంత ఆహారంకోసం అధికాహారోత్పత్తికోసం పాటుపడ్డాం. కార్మికుల జీవితం విచ్ఛిన్నం కాకుండా కాపాడాం. శక్తివంచనలేక ప్రజాసేవ చేశాం. ఈ ప్రజాసేవ మాకిచ్చిన బలంతోనే ఇప్పుడు ఎన్నికల్లో నిలబడుతున్నాం. మా పార్టీ కార్యక్రమము, పాలసీలే ప్రజల కార్యక్రమము, పాలసీలన్న నమ్మకం నిత్యానుభవం మీద బలపడుతూ వచ్చింది. ఆ నమ్మకంతోనే ఎన్నికల్లో పాల్గొంటున్నాం. ప్రభుత్వం అవాంతరాలు కలిగించుగాక! వ్యతిరేకులు విషప్రచారం సాగించుగాక. ప్రజల అండ మాకుంది. ప్రజలే మాకు పట్టుగొమ్మ! ఎన్నికలఫలితాలు సామ్రాజ్యవాద ప్రభుత్వానికి, ప్రజల రక్తం జుర్రే తిండి దొంగలకు, స్వలాభ పరులకు కావలసినంత కడుపుమంట కలిగించగలవు. మా పార్టీ పట్ల ప్రజల ఆదరాభిమానాలను శంకించేవారి కళ్ళు తెరవగలవు. పార్టీ సభ్యుల్లోను, అభిమానుల్లోను ప్రజాసేవా తత్పరతను, అధికతర ప్రజా విజయ ఆకాంక్షను నూరింతలు చేయగలవు.

— పీపుల్స్ వార్‌నుండి

# ఇండోచైనా స్వాతంత్ర్య పోరాటం

జాతీయైక్య సంఘటన నాయకత్వం కిందఇండోచైనా ప్రజలు జపాను ఫాసిస్టుల్ని ప్రతిఘటించి స్వాతంత్ర్య సమరం సాగిస్తూ వచ్చారు. జపాను ఓడిపోవడంతో ఇండోచైనా స్వాతంత్ర్య పోరాటం నూతన దశకు వచ్చింది. ఇన్ని సంవత్సరాలుగ వాంఛిస్తూ వచ్చిన సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి ఇండోచైనా ప్రజలు బద్ధకంకణులయారు. యుద్ధం ముగియగానే తమది స్వతంత్రదేశం అని ప్రకటించి తాత్కాలిక స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్నారు.

నాటినుంచి అక్కడి ప్రజలకు కొత్తకష్టం చిక్కులు ఎదురయ్యాయి. ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో మిత్రులమంటూ వ్యవహరించిన ప్రభుత్వాలు ఇప్పుడు ఇండోచైనామీద కత్తికట్టాయి. మీరు స్వతంత్రులు కాకూడదు, బానిసలుగానే పడిఉండాలని దమాయించాయి. ఫ్రెంచి ప్రభుత్వంవారు తమ సేనలను పంపి అక్కడ స్వాతంత్ర్యోద్యమాన్ని రక్తప్రవాహంలో ముంచెత్తుతున్నారు. బ్రిటిషు సామ్రాజ్యవాద బలం ఫ్రెంచి దురాక్రమణకు అన్ని విధాల తోడ్పడుతూంది.

దేశంలో అడుగు పెట్టగానే బ్రిటిష్ సేనాధిపతి మేజర్ జనరల్ గ్రేసీ ఒక ప్రకటన చేశాడు. ఏలాంటి పత్రికలు ప్రకటించకూడదన్నాడు. ప్రదర్శనలేవీ జరగరాదని శాసించాడు. మిత్రసైనికులు తప్ప మిగిలిన వారెవ్వరూ చివరకు కర్రముక్కయినా పట్టుకోకూడదన్నాడు. జపాను సైనికుల్ని, గూర్ఖాలను శాంతి సైనికుల్ని వీధుల్లో కావలా ఉంచాడు. బ్రిటిష్ సైనికాధికారులకు నిన్న మొన్నటి మిత్రులు శత్రువు లయారు; శత్రువులు మిత్రులయారు!

సెప్టెంబరు 20 వ తేదీ వరకు ఇండోచైనాలో కొన్ని పట్టణాలుతప్ప మిగిలిన దేశమంతా తాత్కాలిక స్వతంత్ర ప్రభుత్వపరిపాలనక్రిందఉంది: ముఖ్యపట్టణం సైగాన్‌లో పురపరిపాలన స్వతంత్ర ప్రభుత్వానిది. మిలిటరీ అధికారం బ్రిటిష్‌వారిది. ఫ్రెంచివారి కెక్కడా స్థానం లేకుండా పోయింది.

21 ఉదయానికి పరిస్థితులు మారాయి. తెల్లవారుజాము నాలుగుగంటలకు సైగాన్ వీధులు తుపాకి కాల్పులతో మారుమోగాయి. ఫ్రెంచి సైనికులు మిలిటరీ లారీల్లో బయలుదేరి వీధుల్లో అగ్నివర్షం కురిపించ సాగారు. వారిచేతుల్లో బ్రిటిష్, జపాన్ మరఫిరంగులు మెరసిపోతున్నాయి!

### బ్రిటిష్‌వారి మద్దతు

తలవని తలంపుగా విరుచుకుపడిన ఈ దురాగతాన్ని ఇండోచైనా సైనికులు అడ్డి ప్రతిఘటించలేక పోయారు. ఫ్రెంచివారికున్న ఆయుధబలంకూడ స్వాతంత్ర్య యోధులకు లేకపోయింది. ప్రభుత్వ భవనాలు, పోలీసు స్టేషన్లు ఫ్రెంచిదళాల వశమయాయి. చాల మంది ఇండోచైనా యోధులు వీర మరణం పొందారు. ఫ్రెంచివారు తాము ఖైదు చేసిన వారి నందరినీ చాల అవమానకరంగా హింసించనారంభించారు. ఇంతజరుగుతున్నా బ్రిటిష్ మిలిటరీ అధికారులు ఏమీ లేనట్లే వ్యవహరించారు. వారి జపాను, గూర్ఖాకావలకులు ప్రజల్ని బెదిరిస్తూ గస్తీ తిరుగుతూనే ఉన్నారు.

బ్రిటిష్ మిలిటరీ అధికారుల మద్దతుతోనే ఫ్రెంచి సామ్రాజ్యవాదులీ దురాగతానికి ఒడిగట్టారనడానికి ఏలాంటి సందేహం లేదు. ఇక, ఫ్రెంచివారుపయోగించిన సేనలెలాంటివో చూద్దాం. వెనుకటి ఫ్రెంచి సామ్రాజ్యప్రభుత్వాలు, ఏరికూర్చిన రౌడీలతో తమ వలసదేశ సేనల్ని నింపేసేవారు. అరకమే ఇప్పుడు ఇండోచైనా స్వాతంత్ర్యదళాలమీద దాడి వెడలింది. జపానువారు నెత్తినెక్కికూర్చున్నప్పుడు వీళ్ళంతా చేతులు జోడించుకొని మెసిలారు. ఆరోజుల్లో గెరిల్లా పోరాటాలు సాగించింది ఇండోచైనా దేశభక్తులు. జపానువారు తొలగిపోగానే, మొనగాళ్ళలాగ వచ్చి ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని అణగద్రొక్కజూస్తున్నారు. అంతేకాదు. విషీ పాలసీ ప్రకారం జపానువారితో పొత్తుకుదుర్చుకున్న ఫ్రెంచివారు కూడా ఈనాడు ముందుకువచ్చి ఇండోచైనా ప్రభుత్వాన్ని "జపానువారి తొత్తు" అని విమర్శించ సాహసిస్తున్నారు. అక్కడి స్వాతంత్ర్యయోధులను బందిపోటు దొంగలుగాను, స్త్రీల నెత్తుకు పోయే కిరాతకులు గాను చిత్రిస్తున్నాయి సామ్రాజ్యవాద వార్తాసంస్థలు.

బ్రిటిష్, ఫ్రెంచి దురాక్రమణ నానాటికి మితిమించుతూన్నట్లుంది. బ్రిటిషు ప్రభుత్వం ఫ్రెంచి వారికే పూర్తిగా మద్దతునివ్వ నిశ్చయించుకున్నట్లుంది. గూర్ఖాలను, తమచేతికింద నున్న జపాను సైనికులను విరివిగా ఉపయోగిస్తూంది. ఇండోనీసియాను డచ్చివారికి, ఇండోచైనాను ఫ్రెంచివారికి పూర్తిగా స్వాధీనపరచడానికి బ్రిటిష్‌మిలిటరీఅధికారవర్గం గుప్తప్లాను వేస్తున్నారట. అడ్మిరల్ మౌంటుబాటన్ ఇండోచైనాలో పనిచేస్తున్న మిత్రసైనికుల 'సాహసాన్ని' అభినందించాడు. ఇండోనీషియాకు డచ్చిసేనల్ని, ఇండోచైనాకు ఫ్రెంచి సేనల్ని తెప్పించడానికి బ్రిటిషు అధికారులు నిశ్చయించుకున్నట్లు తెలుస్తూంది

### ప్రజలకు విజయం తప్పదు

ఇండోచైనాలో ఫ్రెంచి సామ్రాజ్యాన్ని తిరిగి ప్రతిష్ఠించడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నిశ్చయించుకున్నారు. ఈవిధంగా వరప్రసాదంగా లభించిన సామ్రాజ్యాన్ని అనుభవించడానికి ఫ్రెంచిసామ్రాజ్యవాదులు గుటకలువేస్తున్నారు. కాని ఒక్క విషయం నిజం. ఇండోచైనా ప్రజలు, యీ సామ్రాజ్యవాదులనుకున్నట్లు "వెనుకబడిన వలసదేశాల ప్రజ" లెంతమాత్రం కాదు. ఫాసిస్టు దురాక్రమణ బాధలను వారు చవిచూచారు. సామ్రాజ్యవాదుల వగలను కూడా తెలుసుకున్నారు. తమ దేశం తిరిగిసామ్రాజ్యవాదుల చేతుల్లోకి పోకుండా కాపాడుకోవాలనే చైతన్య పూరితులు నేటి ఇండోచైనా ప్రజలు. ఒక్క ఇండోచైనా ప్రజలేకాదు—ఆసియాలోని అన్ని వలసదేశాల ప్రజల సంగతి ఇంతే! అందువల్లనే ఉత్తర ఇండోచైనాలో స్వాతంత్ర్య యోధులపై దాడికి బయలుదేరిన ఫ్రెంచి పటాలాలను అక్కడి చైనా సైనికులు ఆపివేశారు. వలసదేశాల ప్రజలు, ఇతర దేశాల్లోని అభివృద్ధి కాముకులు ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వాల వైఖరిని ఏకగ్రీవంగా ఖండిస్తున్నారు. ఈనాడు బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఇండోచైనా ప్రజలపై తమ పశుబలాన్ని ప్రయోగించవచ్చు. అక్కడక్కడ విజయాలు సాధించవచ్చు. కాని, ప్రపంచ స్వాతంత్ర్య కాముకుల సానుభూతి సహకారాలతోఇండోచైనా ప్రజలే అంతిమ విజయం సాధించటం ముమ్మాటికి నిశ్చయం.

## వెనుకటి చరిత్ర

1944 ఆక్టోబరులో జపాను ఫాసిస్టులు ఇండోచైనాను ఆక్రమించుకొన్నారు. ఆనాటి నుంచి ఆదేశపు ప్రజలు జపాను ప్రతికూల స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రారంభించారు. కాని ఇండోచైనా స్వాతంత్ర్య పోరాటం యొక్క చరిత్ర చాలా పెద్దది. దీనిని గురించి ప్రపంచాని కింతవరకు ఏమీ తెలియదు. 1944 లో జపాను ప్రతికూల పోరాటంలో తమకు శక్తికొలది సాయం చేయవలసిందని మిత్రదేశాలను కోరుతూ 'ఇండోచైనాస్వాతంత్ర్య సంఘటన' వారొక ప్రకటనచేశారు. తమ దేశపు స్వాతంత్ర్య పోరాటంయొక్క చరిత్రను ఆ ప్రకటనలో క్లుప్తంగా తెలియ జేశారు:

1885 లో అన్నాం (ఇండోచైనా)ఫ్రెంచి సామ్రాజ్యానికి ధారపోయబడింది. ఆసంవత్సరంలోనే ఫ్రెంచివారు హటాత్తుగ దాడి చేశారు; రాజు, రీజంటు పారిపోయారు.

1886 నుంచి తిరుగుబాటు ఉద్యమం ప్రారంభమయింది. ఫాన్ దిన్ వయింగ్ నాయకత్వాన ఉత్తర అన్నాంలో ఇదిమొట్టమొదట తల చూపింది. అదే సమయంలో మరొక స్వాతంత్ర్య యోధుడు టౌంకిన్ డెల్టాలో గెరిల్లా పోరాటం ప్రారంభించాడు.

1900 ప్రాంతానికి ఈ తిరుగుబాటు ఉద్యమం మేధావి తరగతులకు కూడా వ్యాపించింది. టౌంకిన్ వంటి కొన్ని ప్రదేశాల్లో ఫ్రెంచిసేనల్ని ప్రతిఘటించి స్వాతంత్ర్య పోరాటాలు సాగించారు. కొన్ని సంవత్సరాలవరకు ఈఘర్షణలు సాగుతూనేవచ్చాయి.

1907 తరువాత తలపన్నును ప్రతిఘటిస్తూ బ్రహ్మాండమైనఉద్యమం ప్రారంభమయింది. ఆదేసమయంలో ఫ్రెంచి ఇండో-చైనా సారస్వత రంగంలో నూతన విప్లవకర చైతన్యం ప్రారంభమయింది.

1909 లో హనోయ్‌లోని ఫ్రెంచిసేనను స్వాతంత్ర్య సేనలు చుట్టు ముట్టాయి. ఫ్రెంచివారి క్రిందఉండిన అన్నాం సేనల్లో కూడా తిరుగుబాటు ప్రారంభమయింది.

1914-18 కాలంలో తిరుగుబాటు ఉద్యమం చాలా తీవ్రరూపం దాల్చింది.

### ప్రజాస్వామిక చైతన్యం

1920 నుంచి దేశంలో ప్రజాస్వామిక చైతన్యం అభివృద్ధి పొందసాగింది. రాజకీయ పార్టీలు బహిరంగంగాను, రహస్యంగాను నిర్మాణం కావడం జరిగింది.

1924-25లో ఈ విప్లవోద్యమ నాయకుల్లో ఒకడయిన ఫాన్‌బోయ్‌చావ్‌ని ఫ్రెంచివారు చైనాలో అరెస్టు చేసి యావజ్జీవ శిక్ష విధించారు. ఈశిక్షను రద్దుచేయాలని దేశమంతటా ఆందోళన జరిగింది. ఫ్రాన్సులో ఖైదుచేసిన ఆ యోధుడిని అన్నాంకు తీసుకురాక తప్పింది కాదు. ఆ తరువాత కొద్ది రోజుల్లోనే అతను సైగాన్‌లో చనిపోయాడు. అంత్యక్రియల సందర్భంలో దేశమంతటాజరిగిన ప్రదర్శనలు స్వాతంత్ర్యోద్యమాన్ని ఎన్నో అడుగులు ముందుకు తీసుకు పోయాయి.

1927 లో 'అన్నాం జాతీయపక్షం' ఏర్పడింది.

1928-29 లో కార్మికులలోను, కర్షకులలోను, గొప్పసంచలనం కలిగింది.

1930-34 లో ఇండోచైనా కమ్యూనిస్టుపార్టీ ఏర్పడింది. దేశమంతటా బ్రహ్మాండమైన రైతుప్రదర్శనలు జరిగాయి. ఫ్రెంచి సామ్రాజ్య ప్రభుత్వాన్ని కూలదోయాలనే విప్లవదీక్ష ప్రజల్ని ఉర్రూతలూగించింది. దానితోపాటు ఫ్రెంచివారి నిర్బంధ విధానం భయంకర రూపం దాల్చింది.

1934-35లో సైగాన్‌లో చట్టసమ్మతమైన విప్లవోద్యమం సాగింది. ఉద్యమ ప్రతినిధులు మునిసిపల్ ఎన్నికల్లో కూడా గెలిచారు. 1936 తరువాత ఎన్నికలలో సంరక్షణకోసం "ఇండోచైనా కాంగ్రెసు" జరిగింది. సైగాన్, హనోయ్ మొదలైనకొన్ని ప్రదేశాల్లో విప్లవకర ముద్రణాలయా లేర్పడ్డాయి. వలస ప్రభుత్వ కౌన్సిల్ మొదలైన సంస్థలకు విప్లవోద్యమ ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు.

1939 లో ఫ్రాన్సు యుద్ధంలోకి దిగడంతో నిర్బంధవిధానం హెచ్చు పెరిగింది. ఉద్యమం తిరిగి రహస్య దశకు వెళ్ళింది. స్వాతంత్ర్య సాధనకు 'ఐక్యప్రజా సంఘటన' కొరకు కృషి ప్రారంభమయింది.

1940 లో విషీ హిట్లరుకి దాసోహం అన్నారు. తిరుగుబాటు తీవ్రమయింది.

1941 జనవరిలో విప్లవకర సంస్థలన్నీ కలసి "ఇండోచైనా స్వాతంత్ర్య సంఘటన" ఏర్పడింది. సామ్రాజ్యవాదాన్ని, ఫాసిజాన్ని ఎదుర్కొని దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం చేకూర్చడమే ఈసంస్థయొక్క ఆశయం. ప్రజలందరికి వోటింగుహక్కు కలిగించి, ప్రజాస్వామ్య సూత్రాలను దేశంలో అమలు జరపాలని దీనికోరిక. స్త్రీలకు పురుషులతో సమాన హోదా యివ్వాలని; మైనారిటీ జాతులకు వ్యయం లేని విద్యాధికారము ఇవ్వాలని ఈసంస్థ ప్రణాళిక స్పష్టం చేస్తూంది. ప్రజలకు సంపూర్ణ విజ్ఞానాభివృద్ధికోసం దేశంలో కళాశాలలు, వృత్తి విద్యాశాలలు స్థాపించడం దీని కార్యక్రమంలో ఒక భాగం. ఈ సంస్థ 1944 లో దేశాన్నాక్రమించుకొని, కూర్చున్న జపాను ఫాసిస్టులను, వాళ్ళకు తోడ్పడుతున్న విషీ అధికారులను రూపుమాపడానికి కార్యక్రమం నిర్ణయించుకొని, ఈసంస్థ మిత్రమండలిని శక్తికొలది తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేసింది.

---

చిన్న కథ

# షష్టిపూర్తి

అవసరాల సూర్యారావు

తూర్పు ముత్యాలు పాకలో నులక మంచంమీద చతికిల పడ్డాడు. పొద్దుగ్గా తన జుత్తుముడిని విప్పుకొని మునివేళ్ళతో సవరించుకొంటున్నాడు. పిఠాపురం సంతలో కొన్న పూలముక్క నులకమంచం కోడుమీద పడేసివుంది. సీత, దాకదగ్గర మేకుకి తగిలించిన సీసాకాయ తీసి మొగుడి దగ్గరకు పట్టుకెళ్లింది. సీత వాడికి మారుమనువు. భార్య కొబ్బరినూనె రాస్తూ కర్రదువ్వెనతో తల్లతీస్తూంది. జడలో వేసుకుని అల్లుకునే సవరం గట్టిగా విడిపింది. జుత్తంతా మెతకకంపు కొడుతోంది. పేనొకటి పారిపోతోంది చరచరా. మొలలోని చిక్కంతీసి ముత్యాలు డబ్బు లెక్క చూసుకున్నాడు. రెండు రూపాయల ముప్పావలా వుంది. కరణంగారు తాపీపని చేసినందుకుయివ్వవలసిన అర్ధరూపాయీ యిస్తే, అదికూడా పట్టుకుని సంతకి పోవచ్చును. ఊళ్లో కరణాలూ మునసబులూ పనులు చేయించుకొని కూలిడబ్బు లియ్యడానికి కలా గింజుకుంటారేం చెప్మా - అనుకున్నాడు. ఏదో ఇంతగద్దు భూమిదున్నుకుని వేసంకాలంలో పొలంపనులేవీ ఉండవుగనుక వుత్తినే కూచుంటే బువ్వెలా వస్తుందని చెప్పి తాపీపని చేసుకుంటూ పైసా పరకా ఆర్జించుకుంటున్నాడు.

సీతకూడా సంపాదనపరురాలే! పిఠాపురం లక్ష్మివారం సంతకెళ్ళి వారం వారం ఉల్లిపాయలూ, ఉల్లికోళ్లూ, వేరుశెనక్కాయలూ, కొనితెచ్చి పూళ్ళో పిరవాణ స్తంభం దగ్గర గోనెపర్ద పరుచుకొని కొట్టు పెడుతూంటుంది. అంతికీలూ, కొబ్బరుండలూ బడిపిల్లలు కొనుక్కొని యిళ్ళకి తింటూ పోతూంటారు. దుకాణంలో మిగిలిన ఆ నాలుగు డబ్బులూపెట్టి తాలింపు సామాను కొనుక్కొని కొత్తకోమటింటి నుంచి తన గుడిసెకి పోతుంది. ఈ వేళ తాను పెత్తందారు యింట్లో ధాన్యం దంపడానికెళ్లాలని మొగుణ్ణే సంతకి ముస్తాబుచేస్తోంది. ముస్తాబు పూర్తయాక ముత్యాలు గోడదగ్గరకెళ్ళి నిలబడ్డాడు. అలికిన గోడకి జెత్తెడుమేర కన్నంతీసి అద్దంపెంకు అతికించివుంది. ఆఅద్దంలో చూసుకుంటూ,ముత్యాలు "దుద్దులుంటే బావుండునే!" అన్నాడు. "ఎక్కణ్ణించి తేన్రా! దస్తు కట్టేసినావ్ గదరా!" అంది సీత; పన్నుకట్టేందుకు దుద్దులు తాకట్టుపెట్టిన సంగతి జ్ఞాపకం వచ్చి ప్రాణం చివుక్కుమంది. పొద్దున్నే లేచి ఎవడిమొహంచూశాడో అపొద్దు.... తొలీతా దివాణానికి పన్ను కట్టినా మళ్ళీ కట్టవలసొచ్చింది రశీదు ఆయన యివ్వాలేదు, ముత్యాలు అడగనూలేదు. కాని మరి పదిపన్నెండు రోజులు పోయాక పన్నుకోసం జప్తన్నాడు. ఊరంతా టముకు వేయించాడు. తలెత్తుకొని మర్నాడు తిరగలేకపోయాడు. ఈపన్నులూ, పంటలూ, వెట్టిచాకిరీలూ పడలేక సొతంత్రంగా బతకచ్చునుగదా అని, బీడీకొట్టు పెట్టుకుందాం అన్నాడు. సీత బాగుందంది కాని, కుత్తికంటు మాత్రం తాకట్టుపెట్టద్దంది. తాకట్టు వాకట్టయిపోతే ఆనక ముసిలిదాన్నయితే నాకాలికి చేతికి ఎవరొస్తార్రా అని ఏడ్చింది. లేకపోతేనా, ఈపాటికి ప్రాణం హాయిగా వుందును. ఈవెట్టిచాకిరీలు తప్పిపోయి వుందును. కరణంగారి వెట్టిచాకిరీ గాబులతో నీళ్ళు తోడడం లగాయతు కొంప కట్టిచ్చేవరకూ వుంటుందాయెను!

కరణంగారు మాపెద్ద గడుసుబుర్ర; అంతా గోనెపిచు వ్యవహారం. అలాగే మండువా లోగిలి కట్టేరు. దివాణానికి కరణంగారంటే పంచప్రాణాలూను! దివాణంలో పెళ్ళిళ్ళూ పేరంటాలూ అయితే, కరణంగారిదే కర్రపెత్తనం! బీరకాయలూ పొట్లకాయలూ కొల్లలుకొల్లలు వసూలుచేసి తోలేస్తారు. దివాణం సొమ్మంటే తన సొమ్ముకంటే పదిలంగా చూచుకుంటారు. ఓసారి జమ్మాల్ గట్టుని దివాణం వేపచెట్టెక్కి ముత్యాలు పందుంపుల్ల విరుచుకుంటూంటే, దివాణం తరఫున సాక్ష్యం చెప్పడానికి కరణంగారు పట్నం వెడుతూ వెడుతూ ముత్యాలుని చూసి, "ఎవడమ్మగారి సొమ్మురా! దిగు దిగు"అని కర్ర గిరవాటేశారు. మళ్ళీ అర్ధరాత్రివేళ అమ్మాయిగారికి పురుడొస్తే లాంతరేసుకుని వచ్చి నాలుగు రోజులక్రితం "ఒరే ముత్తేలూ! మంగలాదినదిగి కత్తివట్రా" అని పురమాయించేరు. మాటకెదురు చెపితే మసనాడు గేదెలూ,ఆవులూ ఎవరివైనా సరే బందుల్దొడ్డిలో వుంటాయ్ కరణంగారూ పెత్తందారుగారూ మునసబుగారూ - అందరి మాటా గొలుసులాగ ఒకదాని కొకటి అతుక్కుపోయి దానితో అందర్నీ బందిఖానా చేస్తారు. ఉద్యోగస్తుల్తో విరోధమంటే ఊరందరితో విరోధమన్న మాట! మరి మొన్న మొన్న ఆసంగతే నిజమైంది. మెరకవీధి కాపుగారు మంగలోణ్ణి బుర్రగీయడానికి రమ్మంటే, వెళ్ళబోయాడు మంగలాడు. మధ్యలో పెత్తందారుగారింట 'పుట్టివెంట్రుకలు' తీస్తారు రమ్మని వాసావాడు పక్కగెత్తుకొస్తే, వాడివెంట వెళ్ళేడు. వల్లవీధి పని చూచుకుని మెరకవీధి కాపుగారింటికెడితే, "ఏరోయ్ యింత నేటు చేశావ్!" అని గద్దించారు. "పెత్తందారుగారు కబురెడితే ఎళ్ళేను బాబయ్య" అంటే,"నాకన్నా పెత్తందారెవర్రా యీ వూళ్ళో"నని నాలుగు లెంపకాయలు వేశాడు. వల్లవీధికీ, మెరకవీధికీ పడదు మరి! వెధవ విరోధాలు! ముత్యాలమ్మ పండుగనాడు సిరిమాను మావీధినుంచి తేవాలంటే మావీధినుంచని రెండు వీధులూ కుమ్ముకుంటాయ్ అంతంత యీసులు కనకనే, దివాణం చెరువు మరామత్తు చేయకుండా వుంది.రెండు వందలెకరాల చెరువు చెరువంటే చెరువా! వొజారవా చెరువు! గోదావరి కాలవవిడిచి పెట్టేవరికి నీరు గలగలమని మువ్వల మోతలు చేసుకుంటూ చెరువులోకొచ్చి నిండుతుంది. తొలిచూలు కడుపుతోన్న ఆడమాలక్ష్మిలా వుంటుంది చెరువు. మన్ను మేటవేసి, అయిదారేళ్ళయి బోర్లించినకడవలాగయిపోయింది. దాని వంతల్లా చంటిపిల్లలాగప్రతిఏటా మన్ను తినడమే. బల్లపెరిగినట్టు చెరువుగర్భం దిబ్బయిపోతే, నీరు పొలాలకి చాలేచాలదు. బాగు చేయించరా బమ్మదేవుడా అంటే రాజుగారు సనేమిరా; వినిపించుకోవడమే లేదు. పోసీ తలో బండిమట్టి తవ్వుకు పోతాం - చెరువు బాగుపడుతుంది మా మాగాణీ పదునవుతుందని మహాజరు పంపుకుంటే, అబక్క ఠాణేదారొచ్చి చర్మా లొలిపిస్తానని పదిమంది రైతులపేర్లు రాసుకెళ్ళాడు! ఆ మరుచటి ఏడాదే ఏనాడూ ఆనవాయితీలేనిది చెరువు చేపలకి వేలం వేయించి కిరాయి సంపాదించాడు బక్క అమీను.

కూలిజనం, రైతులు చేపలు పట్టుకొని ఆ నదిరోజులు తినే కూటిలో మన్నుకొట్టి మంచిపేరు తెచ్చుకున్నాడు కుడిచెయ్యో, ఎడంచెయ్యో చూచుకొని న్యాయంగా శిస్తులు వసూలుచేస్తే దివాణానికి ఆరుంతలవస్తాయ్; చెరువులూ కాలవలూ మరామత్తుచేయకపోతే ఆదీరాదు. కర్రంగా సాపేసీనాగా చెరువు దిబ్బ అయితే నీరు రాకుండా దాన్ని సాగుబడికి వేలంపాడి అవసపుసొమ్ము బకురుదామని బావురుపిల్లి ఇన్‌స్పెక్టరు అవస్థ. అప్పుడే దివాణంలో చాలా చెరువులిలాగే పెసరచేలకి, పాదులకి పాటపాడేరు. ఎంత బేసబబుగా వుంది దివాణం. సువారప్పోతుల్లాటిని ఉద్యోగులు వేలాలూ అమ్మకాలూనా! ఇంతమంది రైతులు వెయ్యి నొక్కగడప వున్నారు! మిడుతూ మిడుతూ చూస్తూ ఊరకుంటారేం చెప్మా!

అప్పుడే బారెడు పొద్దెక్కింది. నాలుగు మైళ్ళు చకచకానడిస్తే సంతనుంచి బేగివచ్చేయొచ్చును. వెంకిముండ "పూలు కొనిపెట్టవంటరా!" అని నాలుగువారాల్లై పీక్కుతింటూంది. ఓ పిడియాలు, అణా అద్దం, కర్రి కుంకుంబరిణా, మాపిటికింత రెయ్యిపొట్టు సంతనుంచి కొనుక్కునితెచ్చుకుందాం అనుకున్నాడు. అబ్బ! వారం వారం గతకల రోడ్డంట నడిచివొస్తూంటే వొంట్లో గూళ్ళన్నీ యిరుకుపడతాయ్ ఆ వెధవ చెరువుగట్టు ఒకమైలూ నడవడం ఒక ఎత్తూ, మిగతా దూరం నడవడం మరొక ఎత్తూను! సంతకెళ్ళిరావడమంటే గొప్ప చీకులాట! వానాకాలం వస్తే సరేసరి! మొలలోతు బాడిలోదిగి మరి సైకిలాగినా బండీ రానేరాదు. మనిషి వెడితే అడుసులోకి అడుగుదిగబడి స్తంభంలా నిలబడిపోతాడు. అయినా అలాగే వెడతారు జనం అంతేకాని దీపూనేటని అడగరు! ఇంతంత జీతాలు తింటున్నారు-మేడలు దిగిరారేం యీ వానాకాలంలో అని అడగడానికి ఎవడికైనా నోరు పెగిలితేనా! పోనీ కనికరించి ఆ మారాజుగారు మరామత్తూ లేదు మనీశత్తులేదు; అసలాయన చెన్నపట్నం సావాసం వెదిపోనీయదు దస్తులమాత్రం అన్నపాశంగా కట్టేయకపోతే గేదెలు ఆవులు గిన్నీ మింతా జప్తు; అపొద్దేమైంది! కట్టు కర్రకి కట్టిన గేదెం పాలైనా పిండుకోనియ్యకుండా పొద్దున్నే తోలుకుపోయారు. గేదంటే గేదా! రెండీతలైనా ఈనలేదు తల్లిమాలక్ష్మి. ఈపూట సేరూ, ఆపూటసేరూ మైనంలాంటి పాలుయిచ్చేది. శనివారం సంతకి తీసుకెళ్ళి అమ్మేశారు. ఎన్ని పశువులొస్తాయ్ సంతకి! తూర్పునించికూడా ముండాసొమ్ములు తోలుకు తెచ్చుకొని అమ్ముకుంటారు. నోరులేని జీవాలు అలాపడి ఏడుస్తాయా నీటికోసం! ధర్మదాత కోటీశ్వరుడున్నాడు మారాజు వూళ్ళో. ఒక్కనీటికుండీ వాటికోసం తవ్వించలేకపోయాడు. పైగా పశువుల్ని దుక్కగా వుంచే పొగిడి, వెండిగిన్నెలు మీటంగంలో పంచిపెడతారట! పదిమందీ పైప్రజ,మారాజు పశువులక్షేమం కనిపెడుతున్నాడని చెప్పుకోవాలి! మనుష్యులకేలేదూ; పశువులకొచ్చాయ్ నీటి సదుపాయాలు! ఇంత ఊరు పేరుచెప్పి కుళాయిలేలేవు. పాతాళలోకంలోంచి నీళ్ళు తోడుకోవాలి.

కారుల్లో సలవబట్టలు కట్టుకొని దుమ్ము రేపుకుంటూ తిరగ్గావేసరా! ఆ కారు దుమ్ము ఏవరి వొంటిమీద పడి బాధపెడుతోందో కొంచెం చూసుకోవాలి.

ఇంత అసహ్యం వుంది కనకనే దివాణం పెట్టెలో, ఆపొద్దు సకమన్నా ఒక్కఓటు పడ్లేదు. కాంగ్రెసువారిమీద దివాణం, దివాణంమీద కాంగ్రెసూ మీటింగులు పెట్టుకొని ఒకళ్ళమీద ఒకళ్లు కత్తులు నూరుకున్నారు. తిట్లాకొట్లా! "తద్దినాల బాసనయ్యకి ఓటేటో దాని కడుపు కాలిపోను ఓటెటో"నని పసం పాడేరు దివాణం నౌకర్లు. మీ చెరువులు బాగుచేయించారా, ఇంతంత పన్నులేమిటి; మీ కి వెట్టిచాకిరీ లేమిటని కాంగ్రెస్సువారు చెప్పేరు. ముత్యాలమ్మ గుడిదగ్గర ఆదివారం వకీలు నకతేని జమీందారులు ఏమిటేమిటో నని ఉపమానంచెప్పి మహచిత్రంగా వర్ణించేరు. ఏమిటని చెప్మా, ఆఁ ఆఁ....జమీందారులు పెద్దపులులు! రైతులు మాకిమేకలు. పెద్దపులులు పంజా విప్పుకుని మేకల్ని రమ్మని పిలవడం దేనికి? అని గద్దించారు. కాంగ్రెసును గెలిపిస్తే జమీందారులు పోతారనిచాటి మరీమరీ చెప్పేరు. చేసిందివట్టం! తెగించి దానంచేస్తాను తేవాపిడికెళురాళ్ళంది. ఆ నాటిమాటలన్నీ ఈ పొద్దుమరిచి మహరాజుగారిని ముస్తాబుచేసి కార్లో కూకోబెట్టి పూరంతా తిప్పుతాడట! ఆయన పుట్రోణ్ణయితే మనకెందుకి సొద? "నేను దగ్గుతాను; నువ్వు పక్కనలెగరెయ్" అన్నట్టుంది వ్యాపారం! లక్షయాభై వేలంటే మజాకాలా! ఎంత తిండి! ఎంతసంత! ఎంతమంది బతకొచ్చునని! కరువొచ్చి కాటకాలొచ్చి శేరు రూపాయిచ్చినా దొరకనిరోజుల్లో ఎవరొచ్చి రైతులకి గుండెదైర్యం చెప్పారు! పైగా మోటుబర్లు కాంగ్రెస్సని తిరుగుతున్న వాళ్లూ బట్టలూ అవీ దొంగతనంగా అమ్మి లాభాలు గడించుకున్నారు. అప్పుడు మన బాధ ఎవడికీ అక్కర్లేకపోయిందికదా అనుకున్నాడు ముత్యాలు. ఓట్లకాలం వచ్చింది. మీటంగాలు చేస్తున్నారు; అడిగినవాడికల్లా ఓటిస్తానననమే! నా మనసుకి నచ్చినవాడికిస్తానంటాపీసారి-అనుకున్నాడు ముత్యాలు. లేకపోతే పెద్దపులి మేకలికి పెత్తందారేమిటి!

పెత్తనాలుమానుకుని సంతనుంచి పెందరాళేవచ్చి పాదులకి గొప్పులు తవ్వుకోవాలనుకున్నాడు. వంగపిందెలు తెంపుకుని కావిడిపొద్దున్నేవేస్తేపావలాఅర్దా కళ్ళమూహొచ్చును. ఇంతపనుండగా కరణంగారు "ఒరే ముత్తిగా! సంతనుంచి నాలుగు కందిపప్పట్రా" అని పురమాయిస్తారు! కరణంగారు మాపెద్ద పెంకిఘటం! ఎక్కడేం దెబ్బతీయాలో ఆయనకి తెలుసును కనకనే, దివాణంలజమాబై వేలలోను పదివేలుదివంతు అన్నారట! పదివేలే! ముండాగ్రామం పదివందల గడప! ఇంటింటికీ పదిరూపాయలన్నా! ముండా సరదా అంతగావుంటే తనే ఖర్చుపెట్టుకుంటే ఎంత దాగుండును! రాజాగారైనా ముస్తాబై పూరంతా ఆయన్ని తిప్పమంటున్నారంటే ఏవో ఓ చెరువు బాగు చేయించాలి; ఓగట్టు తవ్వించాలి, ఓపుట్ట దాగుచేయించాలిగాని ఈ అక్రమ వసూళ్ళేమిటి? విలదీని అడిగేవాదెవరు?

మా రాజుల పక్కల్లో బళ్ళేలు కాంగ్రెస్సంటే. అబళ్ళేరే జమీందారులకి కాపుదల అయితేనే! కాలం ఎంత అడ్డసుడిగావుంది! మహారాజుగారు తన వొంటుకో పీటిప్పించందని కాంగ్రెసుకి కాగితం దఖలు చేశారుట!

దగ్గుకుంటూ ఇంత గంజితాగి ముత్యాలు గోడవక్కనివించన్న పీలికోక చెంగుకి మూతి చేతులూ తుడుచుకున్నాడు; సీత కాటి ఆకులబుట్టలోంచి (మిగతా 8 వ పేజీలో)

# చెముడు ఎస్టేటురైతుల విజయం

మునగపాక చెముడు ఎస్టేటులో ఒక పెద్దగ్రామం. ఎస్టేటుకి ఈగ్రామంనుండి రాబడి 18 వేల రూపాయలు. ఈ గ్రామంలో ఎస్టేటు కాలువలు 13 ఉన్నవి. 1943 వరకు యీ కాలువలు వ్యక్తిగత కంట్రాక్టు పద్ధతిపై మరమ్మత్తు చేయించబడేవి. ఎస్టేటు ఉద్యోగులు, కంట్రాక్టుదారులు, ఆడబ్బు పంచుకొని కాలువలమరమ్మతు సరిగా చేయించేవారుకారు. 1943 సంవత్సరములో ఈ గ్రామములో రైతుసంఘం స్థాపించబడినది. 1944 సంవత్సరములో 1000 సభ్యత్వంతో "రెడ్‌స్టార్" బహుమతి పొందినది. 1944లో ఎస్టేటు కాలువలు మరమ్మతు చేయించకపోయినా, ప్రభుత్వం రైతులమొర పెడచెవినిపెట్టినా, అధికోత్పత్తి కొరకై రైతులే స్వంతముగా కాలువలు త్రవ్వుకొన్నారు.

1945 లో కాలువల మరమ్మతును గురించి మునగపాక రైతులు అనకాపల్లి తాలూకా రైతుసంఘాధ్యక్షులయిన పెంటకోట రమణగారితో సహా ఎస్టేటు దివాను గారివద్దకు రాయబారమువెళ్లి, కాలువలు గురించి, వాటి మరమ్మతుల గురించి చర్చించారు. దివానుగారు ఆయకట్టు రైతులకే కంట్రాక్టు యిచ్చారు.

ఈ కాలువల త్రవ్వు 25-8-45 నాటికే పూర్తి అయినప్పటికి ఎస్టేటు యింతవరకు రైతుల కీయవలసిన డబ్బు యీయలేదు. ఎన్నిసారులు అడిగినప్పటికి వినిపించుకోలేదు. గవర్నమెంటుకు పేష్కసు కట్టవలసి ఉన్నదంటూ - దసరాబల్సు ఉన్నవంటూ - ఎస్టేటు ఉద్యోగులు రైతులను 4 కిస్తీలు ఒకేసారి చెల్లించమని బలవంతపెట్టసాగారు. "మాకు రావలసిన డబ్బు మాకిస్తే మీకిస్తులు మీకు కట్టివేస్తాం" అన్నారు మునగపాక రైతులు. "మీకు రావలసినడబ్బు మా ఇష్టం వచ్చినప్పుడు యిస్తాం. మా డబ్బు మాత్రం మాకు యిస్తారా లేదా" అని జడిపించ జూచారు. కాని రైతులు బెంకుగొంకు లేక నిలుచున్నారు. ఇదే సమయంలో రైతుసంఘాధ్యక్షుడు గ్రామంలో లేకపోవడాన్ని అదనుగా తీసికొని, ఎస్టేటుతో లాలూచీపడే పాతమునసబును పట్టుకొన్నారు ఎస్టేటు ఉద్యోగస్తులు. (ఈయన వ్రాసిన కంట్రాక్టునే రద్దుచేసి, ఆయకట్టు రైతులకు కంట్రాక్టు యిచ్చారు.) ఏమి చిదంబర రహస్యములు మాట్లాడుకొన్నారో ఎవరికీ తెలియవు. ఆ పాతమునసబు రైతులను ఒక్కొక్కనినే పిలిపించి "నీమీదే ఎస్టేటు కేసు పెడుతుంది". ఇంకెవరిమీదా పెట్టదు. నీ భూములు వేలాలు అయిపోతాయి - నేను సాక్ష్యంపలుకుతాను. అప్పుడు నీ గతి ఏమిటి - నీవధోగతిపాలై పోతావు - నీ పెళ్ళాం పిల్లలు గతేమిటి - జాగ్రత్తగా ఆలోచించుకో" - యీ విధంగా ఒక్కొక్కన్ని బెదిరించి, భయపెట్టాడు. రైతులలో రైతులకు చీలికలు కూడా పెట్ట ప్రయత్నించాడు. తనకు ఎస్టేటు సర్వాధికారాలు యిచ్చిందంటూ - తన మాటమీద అందరూ పన్నులు కట్టకపోతే మునగపాక రైతుల నందరినీ మసిచేస్తానంటూ — మిలిటరీని తీసికొనివచ్చి అందరినీ జయిళ్ళలో వేయించేస్తానంటూ - నిరంకుశత్వంగా ప్రవర్తించాడు.

రైతులు ఏంజరిగితే అదే జరగనివ్వండి. మా రమణబాబు వచ్చిందాకా మేము కిస్తులు కట్టమన్నారు. "రమణబాబుతోసహా మేము అన్నిటికి సిద్ధమయేఉన్నాం - మా అందరి కొరకు రైతుసంఘం పెట్టి కష్టసుఖాలు లెక్కచేయకుండా పనిచేస్తూవుంటే మేము చూస్తూ ఊరుకోము - ఆయనతో పాటే మేము" అని సమాధానమిచ్చారు.

9 తేదీని రమణబాబు మునగపాక రావడముతోనే, రైతులంతా వాళ్ళను జడిపించిన జడిపింపులు — బెదరించిన బెదరింపులు చెప్పారు. రమణగారు "మీకు వచ్చిన భయంలేదని" వారికి ధైర్యం చెప్పారు. మొదట ఎస్టేటుతో రాయబారము జరిపించారు. మునగపాక రైతులయెడ సానుభూతితో మంగళవరపుపేట, మూలపేట రైతులు కూడ నిలబడ్డారు. మునగపాక రైతుల సంగతి తెలిస్తేనే మేము కిస్తులు కట్టుతాం అన్నారు. దీనితో రైతుసంఘాల బలం తెలియవచ్చింది ఎస్టేటుకి

ఆఖరుకు 11-10-45 తేదీని రైతులకు రావలసినంత డబ్బు యిచ్చివేసి, కిస్తులు కట్టేలాచేయాలనికోరారు ఎస్టేటుఉద్యోగులు.

12-10-45 తేదీరాత్రి గ్రామ రైతుసంఘ యాజమాన్యాన బహిరంగసభ జరుపబడినది. ఆ సభలో రమణబాబు సంఘవిచ్ఛిన్నకుల్ని బహిరంగపరచి - అవసరమయితే వారు ఎంత నీచమునకు దిగుతారో కూడా తెలియజేసి - రైతులు సంఘీభావముతో తమ సమస్యలు ఎలా తీర్చుకోగలరో - ఎలా తమ కష్టాలనెదుర్కోగలరో వివరించారు. ఇవన్నీ సాధించుటకుగాను, రైతులందరు 100 కి 100 మంది రైతుసంఘాలలో చేరాలని ఉద్బోధించారు.

---

## మునసబు లంచగొండితనం

పుత్తూరు తాలూకాలో (చిత్తూరుజిల్లా) నత్తిపుత్తూరు. చింతకాల్వ గ్రామమునసబు లంచాలకు బాగా అలవాటు పడ్డవ్యక్తి. ఇది వరకొకసారి లంచాలు పుచ్చుకొన్న నేరానికి ఇతన్ని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం మరొక లంచం కేసు విచారణలో ఉంది. అయినా, ఇతగాడు తన నైజగుణాన్ని వదలలేదు. లంచమివ్వనిదే అప్పుల దరఖాస్తు ఫారాల మీద సంతకం పెట్టనంటాడు. గ్రామంలో ఏమైనా అన్యాయం జరిగితే, రైతుల్ని బూతులు తిడుతూ గద్దించుతాడు. వీని వైఖరి గ్రామంలోని దుండగీండ్రకు, దొంగలకు, ప్రోత్సాహమిస్తూంది.

ఉదాహరణకు 12-10-45 న రైతులు ఒక సారా కేసు (దొంగతనంగా సారాయి తయారుచేస్తూంటే) పట్టుకొని పంచాయితీ ద్వారా మునసబుకు ఒప్పగిస్తే, మునసబు ఆకేసును విచారించనేలేదు. ఇతని విషయమై జిల్లా రైతుసంఘాధ్యక్షుడు ఇ. గోవిందప్ప నాయుడుగారు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారవర్గం యీ మునసబును తొలగించి, ఒక పెద్దమనిషిని నియమించవలసియుంది.

---

# దొంగ మార్కెట్లు

ఇందుపూరు(నెల్లూరుజిల్లా)లో, కో.ఆపరేటివు స్టోరు, ఒక అంగడి, తలమంచిలో 4 అంగళ్లు ఉన్నవి. వీటికి మిల్లుబట్టల కోటా వస్తుంది. ఆరునెలలక్రితం శాస్త్రోక్తంగా మిల్లు బట్టలు ప్రజలకు అందుతూ ఉండినవి. క్రమేణా మిల్లుబట్టలు చిక్కక ప్రజలు నానా అవస్థలు పడవలసివచ్చినది. మిల్లుబట్టలు వచ్చిన వెంటనే గ్రామ పెత్తనదారులకు ఎక్కువగా యివ్వటంవల్ల, ఇచ్చినవారికే ఇవ్వటం వల్ల గుడ్డ సంపకంవిధానమే అరాచకమైంది. బ్లాక్‌మార్కెట్టుకు కూడా దారితీసింది.

ఈ పరిస్థితులలో మిల్లుబట్టలు ప్రజలందరికి సక్రమంగా పంచేబాధ్యత రైతుసంఘాల మీద పడింది. వెంటనే అన్నివర్గాల ప్రజలతోను చర్చించి, ఒక గుడ్డపంపకం కమిటీని ఏర్పరిచారు. తలమంచిలో జి. కోటయ్యని (కోవూరు, తా.రై.వర్కింగుకమిటీసభ్యుడు), ఇందుపూరులో వై దశరధరామయ్యను (కో. తా. రైతుసంఘ సహాయకార్యదర్శి), ఇంకా కొంతమందిసభ్యులను ఎన్నుకున్నారు. ఈ సభ్యులనుండి రైతుసంఘ చీటీ తెస్తేనే తప్ప యే వర్తకుడు అమ్మకూడదని నిర్ణయించుకున్నారు. ఈపద్ధతి షుమారు 4నెలల నుండి అమలు జరుగుతోంది.

మొదట్లో గుడ్డ ఎక్కువకావాలనే స్వార్థపరులు కమిటీలను విచ్ఛిన్నము చెయ్యడానికి విశ్వప్రయత్నాలు చేశారు. పై అధికారులకు రిపోర్టుచేస్తామన్నారు. వర్తకులను రెచ్చకొట్టారు. లైసెన్సులను రద్దుచేయిస్తామని భయపెట్టారు. వాళ్ళ తప్పుడు ప్రచారం బయటపెడుతూ రైతుసంఘాలు తీవ్రంగా ప్రచారంచేశాయి. మొదట్లో ప్రజలకి కమిటీమీదనున్న అనుమానాలు తొలగిపోయాయి. ఇప్పుడు వ్యతిరేకులు నోళ్లమూశారు. గుడ్డ సరిగా పంపకమవుతూ వున్నది. ప్రతివారు రైతుసంఘాలలో చేరుతున్నారు.

---

## నెలూరుజిల్లా రైతు సంఘం

●

పై సంఘ జనరల్‌బాడీ మీటింగు 29-10-45 ఉదయం గం 9 లకు జిల్లా రైతుసంఘం ఆఫీసులో జరుగును.

కార్యక్రమం :

1. నిబంధనావళిలో సవరణలు
2. రాబోవు కేంద్ర, రాష్ట్రశాసనసభల ఎన్నికలు. రాష్ట్ర రైతుసంఘంవారి సూచనలు ఎన్నికల ప్రణాళిక మొదలగు విషయాలపై నిర్ణయాలు.
3. కార్యదర్శి ప్రవేశపెట్టే యితర విషయాలు.

అభివందనములతో
(సం.) బస్వారెడ్డి శంకరయ్య.
కార్యదర్శి

---

## క్షమార్పణ

ఒంగోలు తాలూకాలో పమ్మివరం ఒక చిన్నరైతు గ్రామం. గత 2 సంవత్సరాలనుండి ఇక్కడి రైతుసంఘ వర్కర్లు రైతుసంఘం ఏర్పాటుచేసి కిరోసిన్ పంపకం - ఆహార పంపకం మొదలగు విషయాల్లో కృషి చేస్తున్నారు. సభలు - వార్తాపత్రికల ద్వారా ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్గిస్తున్నారు. ఇక్కడ ముగ్గురు వర్తకులకు చిల్లర గుడ్డల లైసెన్సులు ఉన్నవి. ఇంతవరకు వీరికి వచ్చిన కోటాగుడ్డ కంట్రోలు ధరలకు ఇచ్చే మామూలే లేదు. రైతుసంఘం వర్కర్లు జోక్యం తీసుకొనిఅడిగినా బుకాయిస్తున్నారు. ఈనెల 2వ తేదీని చేబ్రోలు సుబ్బరాయుడు, కుమార్తు నాగభూషణం, చదలవాడరంగుగుడ్డల వ్యాపారికి 3 మల్లుతానులు రు. 63-0-0 లకు బహిరంగంగానేఅమ్మారు. నార్నె సుబ్బయ్య అనే రైతు ఈ అన్యాయం సహించలేక అతన్ని పట్టుకొని రైతులవద్దకు తీసుకొని వచ్చారు. రైతులు విచారించి మల్లుతానులు అమ్మిన వర్తకుని పిలిపించి చీవాట్లుపెట్టి కేసు పెట్టుటకు సిద్ధపడ్డారు. ఇన్నాళ్ళ నుండి నిర్భయముగనున్న ఈ దొంగవ్యాపారి లొంగివచ్చి మల్లుతానులు తానే అమ్మినట్లు ఒప్పుకున్నాడు. 2 తానులు తనకు వచ్చిన కోటా అనియును, మూడవది చేబ్రోలు రామకృష్ణయ్య అనే ఇంకో వ్యాపారివద్ద మారు బేరానికి తెచ్చి యిచ్చానని చెప్పాడు. ఇక యిట్లు చేయనని -బుద్ధివచ్చిందని క్షమార్పణ చెప్పుకున్నాడు. ఇకముందు రైతుల యిష్ట ప్రకారం కంట్రోలు ధరలకే అమ్ముటకు అంగీకరించాడు. పట్టుకున్న తానులు ప్రజలకు కంట్రోలు ధరకుపంచుటకు నిర్ణయించుకున్నారు.

పై దొంగవ్యాపారులిద్దరు ప్రకాశం పంతులుగారు ఉప్పుగుండూరు వచ్చినప్పుడు ప్రకాశం నిధికి చందాలు సమర్పించిన దేశభక్తులు!

★

## దొంగ దొరికాడు

వినుకొండ తాలూకా కొత్తపాలెం కాపురస్తుడు అన్నా నరసింహం అను వర్తకుడు. 9-10-45 తేదీన సాయంత్రం షుమారు 4 గంటలకు, 10 సిమెంటు బస్తాలు, $4\frac{3}{4}$ డబ్బాలు కిర్సనాయిలు, తీసుకొని వెళ్ళుచుండగా, కామ్రేడ్ హనుమంతరావు వెళ్ళి చీకటిగలపాలెంవద్ద పట్టుకున్నారు. పై రెండు వస్తువులకు బిల్లు చూపమని అడుగగా, బిల్లులు లేవని 10 సిమెంటుబస్తాలు వినుకొండలో మోటపోతుల లక్ష్మీనరసింహం వేసినాడనీ అవి తనవూరికి 2 ఫర్లాంగుల దూరంలోవున్న నాగిరెడ్డిపల్లి కాపురస్తుడు గుడిపాటి సుబ్బారావుకు పంపుతున్నాననీ, కిర్సనాయిలు డబ్బాలు తమ గ్రామంలో కిర్సనాయిలు డీలరుకు వినుకొండలో రెడ్డి సర్పయ్య అను షాహుకారు పంపుచున్నాడనీ, చెప్పేడు. అంతట కామ్రేడ్ హనుమంతరావుఆసిమెంటు బస్తాలు, కిర్సనాయిలు డబ్బాలు చీకటిగలపాలెం గ్రామమునసబుగార్కి స్వాధీన పరచి రశీదు తీసికొని వచ్చినారు.

---

# నేత పారిశ్రామికుల అఖండ విజయం

★

"నాయనా! మొన్న మొన్న నే తూ. గో. జిల్లా చేనేత కాంగ్రెసునాయకులు శ్రీ అనెం వీరభద్రుడుగారు యిక్కడకువచ్చి, మా పారిశ్రామిక సోదరులలో అగ్నిని రగుల్కొల్పేరు. ఇంతతో అగ్నిదేవుడికి గాలిదేవుడు తోడయినట్టు, పారిశ్రామికుల సొసైటీలో మాస్టరు వీవర్సుచేరి మా మజూరీలు రూటికి 30 వంతులు తగ్గించేసారు. ఇటువంటి సమయంలో ఆపద్బాంధవుడిలావచ్చి సాధ్యమైనంతవరకు మజూరీ తగ్గించకుండాచేసి విజయం సిద్ధింపజేసావు. యే స్వార్థపరులైన నాయకులైనా, మాస్టరు వీవర్సు అయినా మీ విజయ రథానికి అడ్డు రాలేరు. మన ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘానికి విజయం తథ్యం."

ఇవి కామ్రేడ్ పడాల రామారావును అభివందిస్తూ 60 యేండ్ల వృద్ధుడు, బొమ్మన లచ్చన్నగారన్నపలుకులు. ఈయనకున 5గురు కుమారులలో పెద్దవాడైన కామ్రేడ్ బసవరాజును చేనేత పుద్యమానికి అంకితంచేశారు. ఆ బసవరాజే పెద్దాపురం చేనేత పుద్యమానికి నిర్మాణకర్త.

28-9-45 న సొసైటీనారు మజూరీలను తగ్గించివేశారు. ఆ సొసైటీలో సుమారు 160 మంది నేస్తున్నారు. కాని సొసైటీ డైరక్టర్సు బోర్డు అంతా మాస్టరు వీవర్సు, పెద్దవర్తకులే.

వెంటనే పారిశ్రామికులు, కామ్రేడ్ రామారావు నాయకత్వాన బహిరంగసభల ద్వారా, రాయబారాలద్వారా ఆందోళన చేశారు. చివరకు 29-9-45 తేదీన నం॥ 19 రు. 5 నుంచి 8 వరకూ చేసిన మజూరీ కోతను రు 2 లకు మాత్రమేతగ్గించడానికి అంగీకరించక తప్పిందికాదు. ఈ విజయం ద్వారా, జిల్లాలో సంఘశక్తివల్ల మజూరీలు పడిపోకుండా నిలబెట్టింది పెద్దాపురం చేనేత సంఘం.

తరువాత 3-10-45 న శ్రీ పుల్సల సత్యనారాయణగారిని ఆహ్వానించి బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈసభ జరక్కుండా చేయడానికి వ్యతిరేకులు జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి మావుళ్ళయ్యగారికి టెలిగ్రాంలు యిచ్చి రప్పించారు. కాని కార్మికుల పుత్సాహాన్ని చల్లార్చడం ఆయన తరంకాలేదు.

సాయంత్రం మహాసభ. మధ్యాహ్నం కామ్రేడ్ రామారావు మావుళ్ళయ్యగారిని ఆహ్వానించారు. సభకు రానన్నాడాయన. కామ్రేడ్ రామారావు, న్యాయన్యాయాలు బహిరంగసభలో తేలుతాయికదా, మీది సరియైన పాలసీ అయితే ప్రజలకు యెందుకు చెప్పరు అని ప్రశ్నించాడు. జవాబు లేదు.

రాత్రిసభకు సుమారు 700 మందివచ్చారు. కామ్రేడ్ సత్యనారాయణగారు, కామ్రేడ్ రామారావు మాట్లాడారు. యిక్కడ ఈ సభ జరుగుతూఉంటే, మావుళ్ళయ్యగారు ఆరోజు రాత్రి వారి కనుకూలమైనవారిని, అమాయకులైనవారిని చుట్టూ పదిమందిని కూర్చోబెట్టుకుని, కమ్యూనిస్టులను తీసేయాలని తీర్మానం ప్యాసుచేయించారు. పెద్ద పెద్ద బట్టలకొట్లున్న యీ నాయకమ్మన్యులు, యిప్పుడు కాంగ్రెసు టోపి తగిలించి, రాట్నంపై నూలు వడకాలని ప్రబోధం చేస్తున్నారు పారిశ్రామికులకు.

కాని, యిటువంటి స్వార్థపరుల ఆటలు కట్టాయి. ది 13-10-45 'ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘానికి' అనుబంధశాఖగా సంఘాన్ని స్థాపించారు. ఆ సంఘంలో 1200 మంది సభ్యులుగా చేరేరు.

★

## రాజీనామా

●

మా కడప జిల్లా చేనేతపారిశ్రామిక సంఘం 25-4-45 తేదీన 40 మంది మాస్టరు వీవర్సు, నూలు రిటైలు డీలర్సు, కొద్దిమంది వీవర్సుతో యేర్పాటుచేయబడింది. ఈసంఘంలో పులివెందుల తాలూకా సంఘం తరపున యిరువురు వర్కింగుకమిటీసభ్యులు తీసుకోబడినారు. అందులో నేనుఒకణ్ణి. ఇంతవరకు 3 వర్కింగుకమిటీ సమావేశాలు జరిగాయి. కాని నాకు ఒక్కసమావేశానికికూడా ఆహ్వానం అందలేదు మాకు. జిల్లాసంఘ ప్రధానకార్యదర్శికి, తెలియకుండా మాజిల్లా చేనేత పారిశ్రామిక సంఘాన్ని సంకీర్ణమగు చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామిక సంఘానికి అనుబంధంగాచేసినారు. అధ్యక్షుడు వి. రామశాస్త్రి (తమ్మలమడుగు) ఈయన 42 ఆగస్టులో జైలుకెళ్ళినాడు. (డిటెన్యూ) వ్యాపారస్తుల ముద్దుబిడ్డడు. ఉపాధ్యక్షుడు దండె కేశవవర్మ (ప్రొద్దుటూరు మాస్టరు వీవరు, కాంగ్రెసు దేశభక్తుడు) వీరిరువురు జిల్లా సంఘాన్ని తమస్వార్థంకోసం ఉపయోగించుకుంటూ 10-10-45 తేదీన సింహాద్రిపురం నూలుడీలర్ల ఆహ్వానంపైన మా తాలూకా విచ్చేశారు. మా తాలూకా సంఘం ఏర్పడిన నాటినుండి అనుబంధ సంఘంగా ఉంటూయుండిన సింహాద్రిపురం చేనేతపారిశ్రామిక సంఘానికిపోటీగాగ్రామంలోని నూలువ్యాపారస్తుల అల్లుండ్రను వారి దళారీలను, భాగస్తులను కలుపుకొని, సింహాద్రిపురం గ్రామ చేనేతపారిశ్రామిక సంఘాన్ని ఏర్పాటుచేసి వెళ్ళినారు. ఈ ప్రబుద్ధులు వెళ్ళిపోతూ, మా పులివెందల తాలూకా చేనేత పారిశ్రామిక సంఘ కృషి ఫలితంగా స్థాపించబడ్డ వెందల చేనేతపారిశ్రామిక కో-ఆపరేటివ్ సొసైటీ రిజిష్టరుకాలేదని, షేరు కాపిటలును నేను కాజేసినానని, ఆడబ్బును బ్యాంకిలో చెల్లించునట్లు జిల్లా కలెక్టరుకు మహజరు పెట్టమని, తర్వాత అందరూకలిసి సొసైటీని రద్దుచేసుకోండని, ఎందుకంటే సొసైటీమమ్మల్నినాశనంచేస్తుందని, నానాకూతలుకూసి వెళ్ళినారు. నిజంగాఆలోచిస్తే సొసైటీ తమఅన్యాయాల అధికలాభాలకు ఆటంకమేగా! వాస్తవిక విషయమేమంటే మాసొసైటీ 23-8-45 తేదీన రిజిష్టరయింది. 31-8-45 తేదీ నుండి ప్రారంభించబడింది. దాదాపు రు. 2500 ల వరకు షేరుకాపిటలును కల్గియున్నది.

నూలు డీలర్ల అక్రమాలకు వ్యతిరేకంగా నిలబడి, సంఘ చైతన్యంతో ముందుకుస్తూన్న చేనేత పారిశ్రామికుల అభివృద్ధిని నిరోధించే వీరి విచ్ఛిన్నపంధాను, సంఘాన్ని స్వార్థంకోసం వినియోగించుకునే వీరి స్వార్థపరత్వాన్ని-నేనెంతయూ గర్హించుచున్నాను. నేతకార్మికుల అభివృద్ధిని కాంక్షించేవారి కెవ్వరికీ పై సంఘంలో స్థానం వుండడానికి వీల్లేదుగనుక పై కడపజిల్లా చేనేత పారిశ్రామిక సంఘానికి రాజీనామా యిస్తున్నాను.

ఇట్లు
— పొన్నతోట వెంకటరెడ్డి
ప్రధానకార్యదర్శి తాలూకా చేనేతపారిశ్రామిక సంఘం

---

# కొత్తనూలు రేషన్‌కార్డుల పంపకం

★

గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశం యీ నెల 8 వ తేదీన శ్రీ దొంతు నాగయ్యగారి అధ్యక్షతను జరిగింది. ఏడు తాలూకాలనుండి కార్యవర్గ సభ్యులు, తాలూకా సంఘాల బాధ్యులు సమావేశానికి హాజరైనారు. ఆ యా తాలూకాల లోని పరిస్థితులను గురించి సమగ్రంగా రిపోర్టులిచ్చారు. తరువాత యీ క్రింది తీర్మానాలు చేయబడినాయి.

### తీర్మానాలు

కమీషనరుగారి ఉత్తరువుల ననుసరించి గుంటూరుజిల్లా టెక్స్‌టైల్ కంట్రోల్ ఆఫీసరుగారు (యారన్) యారన్‌డీలర్లు, చేనేత పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో కూడిన కమిటీలను ఏర్పరచి మగ్గాల లెక్కలను వ్రాయించదలచినట్లు యీ సభవారు తెలిసికొన్నారు. ఈమగ్గాల లెక్కల కమిటీలలో మా సంఘ ప్రతినిధులనుకూడా చేర్చవలసినదిగా యీసభవారుకోరుచున్నారు. కేవలంకోటయ్య అనుచర బృందమునకు చెందినవారే మగ్గాల లెక్కలు వ్రాయడంవల్ల క్రిందటి సంవత్సరం వ్రాసిన మగ్గాల లెక్కలలోను, నూలురేషన్ కార్డులలోను ఎక్కువ లెక్కలిచ్చినట్లు విశదమౌతున్నవి. అందుచేత మా సంఘ ప్రతినిధులను చేర్చితేగాని నికరమైన లెక్కలు తేలి చేనేతవారికి వుపకారం జరగదని తీర్మానించడమైనది.

నూలు రేషన్ కార్డులను గవర్నమెంటు ధనాన్ని వెచ్చించి అచ్చువేయించాలనీ; వాటి కొరకు చేనేతవారినుండి ఏవిధమైన రుసుము వసూలు చేయకూడదనీ; నూలు రేషన్‌కార్డులు పంపిణీ చేయడంలోకూడ టెక్స్‌టైల్ కంట్రోల్ ఆఫీసరుగారే స్వయంగా కార్డులను చేనేత పారిశ్రామికులకు, మధ్యవారితో నిమిత్తంలేకుండా, అందజేయాలనీకోరుతూ తీర్మానించడమైంది.

## గమనిక

9-10-45 వ తేదీన గుంటూరు జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు (యారన్) శ్రీ చావా వెంకట్రామయ్యనాయుడుగారు జిల్లాలోని నూలు వర్తకులను చీరాలలో తమ ఆఫీసులో సమావేశపరచినారు. కమీషనరుగారి సలహా ననుసరించి క్రొత్త నూలు రేషన్ కార్డులను యిచ్చుటకుగాను మగ్గాల లెక్కలను వ్రాయుటకువలయు సలహాలనిచ్చారు. ఈ లెక్కలను తయారుచేయుటలో డీలర్లు పూర్తి బాధ్యత వహించాలనీ, నిష్పక్షపాతంగాను, ఖచ్చితంగాను లెక్కలను తయారు చేయవలెననీ చెప్పినారు. ఈ విషయంలో చేనేత సంఘాల ప్రతినిధుల సహాయంకూడా తీసికోమన్నారు. నూలుకోటాను నెలలో రెండుపర్యాయములుగా పంచవలెననీ, పారిశ్రామికుల కందరికీ సమానకోటాగానే పంచవలెననీ చెప్పినారు. ఒకే నంబరు నూలును కొందరికి హెచ్చుగాను, కొందరికి తక్కువగాను పంచకూడ దనినారు. నెల చివరకు వర్తకులు తమవద్ద మిగిలివున్న నూలు లెక్కను తమ ఆఫీసుకు తెలియచేయవలెనని చెప్పినారు. తాము నియమించిన పద్ధతినిదాటి ఏ వర్తకుడు నూలును స్వతంత్రించి అమ్మకూడదని చెప్పినారు.

ఆఫీసరుగారు మగ్గాల లెక్కలను తీయుటనుగురించి, కార్డుల పంపకమునుగురించి ముద్రించిన ప్రకటనలకు డీలర్లకు యిచ్చినారు. వానిని చేనేత పారిశ్రామికులను పంచమనినారు.

---

## దినపత్రిక నిధి

| | | | |
|---|---|---|---|
| క్రిందటి సంచికలో ప్రకటించిన మొత్తం | 84.303 | 10 | 3 |

### పశ్చిమగోదావరిజిల్లా

| | | | |
|---|---|---|---|
| శ్రీ ములుపూరి పుల్లయ్యతాత పెదపాడు | 116 | 0 | 0 |
| పసల సత్యనారాయణ పెంటపాడు | 1000 | 0 | 0 |
| కొల్లిపరరామమోహనరావు, దెందులూరు | 20 | 0 | 0 |

### తూర్పుగోదావరి జిల్లా

| | | | |
|---|---|---|---|
| యన్నమని లక్ష్మీపతి, దుళ్ళ | 100 | 0 | 0 |
| రాడి సూరెడ్డి వసలపూడి | 10 | 0 | 0 |
| ద్రాక్షారామ గ్రామస్తులు | 30 | 0 | 0 |
| అచ్యుతాపురం .. | 26 | 0 | 0 |
| మోదుకూరు .. | 10 | 0 | 0 |

### రాష్ట్ర కమిటీ

| | | | |
|---|---|---|---|
| ఒక సైనికుడు, చిటగాంగు | 49 | 6 | 0 |
| రెడ్డిసత్యం | 25 | 10 | 0 |

### కడపజిల్లా

| | | | |
|---|---|---|---|
| గజ్జల మల్లారెడ్డి, సావిత్రమ్మగార్ల వివాహసందర్భంలో గూడూరు | 116 | 0 | 0 |
| దోనాల పుల్లన్న, నల్లరెడ్డిపల్లి | 10 | 0 | 0 |
| మొత్తం | 85 816 | 10 | 3 |

# ఏజన్సీ ప్రాంతానికి రైలుమార్గం నిర్మించాలి

తూర్పుగోదావరిజిల్లాలో ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం, నూగూరు తాలూకాల ప్రజలు ప్రయాణసౌకర్యాలు లేక నానాయిబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో గోదావరి వరదలవల్లను, జలాధారములకు మరమ్మతు లేకపోవడంవల్లను, పంటలు తరచునష్ట మవుతూఉంటాయి. 1942 లో వచ్చిన గోదావరి వరదలవల్ల పంట పూర్తిగా దెబ్బతిన్నప్పుడు యీ రెండుతాలూకాలకు రాజమండ్రి ప్రాంతం నుంచి అన్ని సరుకులు రవాణా చేసుకు వెళ్ళవలసివచ్చింది. ప్రతి వరదలోను యిలాగే పంటలు నష్టంకావడం, ప్రజలు అనేక యాతనలనుభవించడం జరుగుతూంది. అలాంటి వరదరోజులలో మోటారు లాంచీలు ఉండవు; రోడ్లమీదుగా అతికష్టంమీద యీ ప్రాంతాలకు సరుకులన్నీ చేర్చవలసి యుంటుంది.

ఇంతేకాదు. వరదలకాలంలో అసలు ప్రయాణంచేయడమే యాతనగా ఉంటుంది. నైజాం సంస్థానంలో ఉన్న కొత్తగూడెం రైల్వేస్టేషనుకుగాని, సింగరేణి స్టేషనుకుగాని, బస్సుమీదుగా ప్రయాణించేసి, రాజమండ్రి చేరుకోవాలి. అలావెళ్ళాలనుకున్నా, ఎంతోకష్టపడాల్సివస్తుంది. కారణం, కిన్నరసాని అనేవాగు (వరంగల్ జిల్లా) ఆరోజుల్లో ఎక్కువగా పొర్లివచ్చి, ప్రయాణాన్ని ఆటంకపరుస్తుంది. కాబట్టి భద్రాచలం నూగూరు తాలూకాలకు రైలుమార్గం తప్పనిసరిగా పడాలి. శ్రీరామనవమికి, ముక్కోటికి భద్రాచలం వచ్చే ప్రజలకు యీ ప్రయాణం ఎంతకష్టమైందో తెలుసు.

ప్రస్తుతం భద్రాచలంతాలూకాలో ఉప్పూరు అనే గ్రామంనుంచి కూనవరంవరకు, అక్కడి నుంచి భద్రాచలం, దుమ్ముగూడెం, వెంకటాపురం గ్రామాల మీదుగా, "బొట్టివిటగండి" వరకు ఒక మామూలు రోడ్డు ఉంది. నాగపూరు అక్కడికి చాలదగ్గర. కాని, ఇప్పుడు కట్టబడే పోలవరం ప్రాజెక్టువల్ల భద్రాచలం మొదలైన గోదావరిఒడ్డు గ్రామాలన్నీ, నదీ ప్రవాహానికి ఎత్తుగానిర్మింపబడతాయి. అప్పుడు యీ మామూలురోడ్డు లేకుండా పోతుంది. కాబట్టి కొత్తరహదారులు ఎన్నో వేయవలసి యుంటుంది. రాజమండ్రి, భద్రాచలం, దుమ్ముగూడెం, వెంకటాపురం గ్రామాల మీదుగా రైలురోడ్డువేస్తే, మంచిరహదారీ సౌకర్యం, వర్తక సౌకర్యం, యాత్రికులకు సౌకర్యం కలుగుతాయి. రైల్వే కార్మికుల నిరుద్యోగ సమస్యను కూడా కొంతవరకు పరిష్కరించవచ్చు.

ఇంతే గాక, భద్రాచలం తాలూకాలో గ్రాఫైట్ మొదలైన ఖనిజసంపద ఎంతో ఉంది. దానిని పైకి తీయించి, ఏజన్సీప్రాంతాన్ని పారిశ్రామికంగా పైకి తీసుకువచ్చేటందుకు పూనుకోవాలి.

ఈ సూచనలను ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి, తగు చర్య తీసుకొంటుందని ఆశిస్తున్నాను.

— సత్తిరాజు రామచంద్రరావు
కార్యదర్శి భద్రాచలం తాలూకా
రైతుసంఘం.

---

(6 వ పేజీతరువాయి)చిరిగిపోయిన పాతకోక ముక్కచించి "పైమీదేసుకోరా!" అని యిచ్చింది.

"నాకోసం ఎవరైనా వొస్తే, పెద్దమ్మి యింటికెళ్ళానని సెప్పే"

"ఏటా సెమాదం?"

"కరణంగోరు నావంతు పందా పదిరూపాయిలేసేసినారు!"

"పందాలేటి?"

"మన మారాజుగారిని తివ్వుతారంట!"

"తివ్వడానికంత డబ్బెందుకోరి?"

"పెన్నపట్నంనుంచి నాటకాలూ, నాయకులూ వత్తాకోరి!"

"మా మెక్కడ్నుంచి తేము!"

"అదేదో అసి సిత్రం సూడు!"

"దానికేన్నేటా మెరకీది కాపుమీద పెత్తందారుగోరు ఎగిరిపడుతున్నారు!"

"కరణంగోరూ తప్పిత్తామని బెదరింపు! లేదంటే హాత్తేరి ఎదవా అని సెంపకాయలు! తంకొక పెద్ద అయిపోనారు!"

"గవిన్నేరూరుకుంటాడా యింతఅన్నేయం జరిగి పోతూంటే!"

"అసలు అడగవలసిందాయన కాదేస్సి! అడగవల్సిన నాయకులే జమాజట్టీల్లోదోసు! ఏటకుక్కల్లాటోరు! అరే మా రాజాగారింట యిందులూ, యిద్దెలూను!"

ముత్యాలు పైమీద కోకపీలిక వేసుకొని, కిర్రుచెప్పులు తొడుక్కొని బయటకి నడుస్తున్నాడు. వీధి మలుపు తిరిగి, మల్లంగొయ్యి దగ్గర కొచ్చేడు. గొయ్యి కంపుకంపు! గబుక్కున గతకల్లోపడి నడుంపూస జెణికినట్టు చిటపటమంది. అన్నీ లంటాలే వీధులన్నీ వీధి వీధంతా చచ్చిపోయినవాడు బిగించిన పిడికెదిలాగుంది. అన్నీ గతుకులూ రాళ్లూ రప్పలూను! మల్లంగొయ్యి కంపు కంపు! కాంగ్రెస్సాయన పంచాయితీబోర్డు ప్రసిడెంటై గోతిని కప్పించేద్దాం అంటే మారాజా పార్టీ నాయుడుగారొద్దన్నారు. ఆయన పెట్టించిన దీపాలీయన తీయిస్తే, ఈయన పెట్టించిన స్కూలు ఆయన తీసేశారు! ఈసారి అంతా వొకటైపోయారు! ఏం చేస్తారో చూడాలి! ముందుకి నాలుగడుగులు నడిచి అచ్చన్నగారింటికొచ్చాడు అబ్బోఅచ్చన్నగారంటేతక్షువజాతకమా! కాపుని కందిగింజనీ వేయించాలని, మెరక వీధికి పల్లపు వీధికి లడాయిపెట్టి ఊరంతా దివాలాతీయించారు. చచ్చిపోయారు కాని, ఈ దివాణం వసూళ్ళలో సగానికిసగం ఆయన తాంబూలం ఖర్చుకిందైపోను!

తాంబూలం నములుకుంటూ మునసబుగారు వొస్తున్నట్టుందే! వొక్క మునసబుగారే కాదు! పెత్తందారుగారు కర్రికాలు మీద కుంటుకుంటూ తోసుకొస్తున్నారు. కరణంగారు పుగాకు రెమ్మ చుట్ట చుట్టుకుంటూ నడుస్తున్నారు. బైనికోలేసుకొని తానేదారుగారు. అమ్మనాయనో! చండశాసనుడు! కర్కోటకుడు! వొస్తున్నారు. ఒస్తున్నారు! యిదేయిదే! తన యింటికే! చందాకే! తనగుండెల్లో ఎవరోచావుడాజా వాయిస్తున్నట్టుంది. గబగబాదొడు లంకించుకోవాలి.

తండ్రి చెప్పకుండా వెళ్ళిపోతున్నాడనుకొని వెంకిముండ గబగబా పాకలోంచి పరుగెత్తుకొచ్చి, ముత్యాలు పంచెపట్టుకొని "పూలు తేవూ!" అని ఊడిగిల పడుతోంది. దాన్ని ఓమూలకుతోసి పాకలోకి పరుగెత్తుకొచ్చి "సీతీ! కరణంగోరూ అరువత్తే నాను లేనని చెప్పేని!" అని కోళ్లగూటిలో కోళ్లని తోలేసి దాంట్లోకి దూరేడు. అబ్బబ్బ ముక్కుశోడాలు మాడిపోతున్న కంపుకంపు! కంపుకంపూ!

"ఆ యెదవ ఎప్పుడొచ్చినా పారిపోవడమే! సత్రాకాయలాగ పూరుపేరు చెప్పి ఈడే మిగిలిపోనాడు! దస్త్రి కష్టేమను! లేదంటాడా జాగర్త! కపట్‌దార్" అంటూ పెత్తందారు కర్ర గుర్రంలాగ తోసుకొచ్చారు.

"నానేటి నేత్తాన్‌బాబా! బీదోళ్ళం! మాకి సందాలేటి కరణంగోరూ!"

"అనక సెప్పనేదంటావ్; ముందే సెపుతున్నాం. అద్దపయింది అర్ధరు. ఆ పది రూపాయలూ తెచ్చి చెల్లించుకుంటావా చెల్లించుకోమను! లేదా కొంపకగ్గి పెట్టుకుంటావా తేల్చైనమాట!"

"పెటుపులికంత కోపమైతే, కనిపెట్టుకున్నోళ్ళం మాగతేటి మునసబుగోరూ!"

"కట్టుకట్టు, కుత్తికంటో, దుద్దులో తాకట్టు పెట్టు! లేకపోతే అనకకావరంముప్పవుతుంది"

"కరణంగోరు తమరే అలా సెలవిత్తే ఎలాండి!"

"అని నీయింటా పటారంగాను! మాటకి మాటా జవాబుచెప్తుంది మాలముండా!"

"పెత్తందారు కరణంగోరికేమాటమిగల్చి వతావ్"అనిదూసుకొచ్చి తమాషాకిఎందుకైనా మంచిదని చెయ్యి ఎత్తేడు.

"కొట్టకండిమారాజా! పుస్తోపూసో అమ్మి సెల్లిత్తాం" అంది సీతి. పెత్తందారు కర్రకాలు మీద కుంటుకుంటూ వెళ్ళిపోయాడు. అసలు కాలు మహారాజాకిచ్చి, ఈసారి కర్రకాలు కాంగ్రెస్‌కిచ్చి దొర విరుచుకు వెళ్ళిపోతున్నాడు.

అంతా వెళ్ళిపోయింతరవాత, కుత్తికంటుతీసి సీతి నూతిలోంచి కేకేసినట్టు "ఈళ్ళ జిమ్మడిపోనూ! ఈళ్ళ నేత్రాల్లో జిల్లేడు పాలొడవా! ఈళ్ళింటో రక్కిను మొక్కలు మొలవా! ఈళ్ళమొలకి మొలతాడు కట్టేవాళ్ళే లేకపోనారా!" అని ఏడుస్తూంది. వాళ్లు వెళ్ళకపోతే భార్య అలా తిట్టదని, కోళ్ళగూట్లోంచి పాకి పైకి వచ్చేడు ముత్యాలు. ముత్యాలు చేతిలో కుత్తికంటు పెడుతూ "తాకట్టెట్టి పెత్తందారు ఎదాన్ని కొట్టు" అంది. పాములాగ, కుత్తికంటు మెలికలు తిరిగి ముత్యాలుచేతుల్లోకి పాకివెళ్ళింది. చింతపండులాంటి బంగారం. బంగారమంటే బంగారమా! మైనపుముద్ద. తనతల్లికి చాకిరీ చేయగా చేయగా, చచ్చిపోతూ సీతిని పిలిచి "దాకపగ్గిర గూట్లో కుత్తికంటుంది. తీసుకోయే!" అని నోరారా పిల్చి యిచ్చింది. పెద్దబొట్టికి పుస్టెకుజబ్బుచేస్తే, అవసరంపడిందిమ్మంటే దుద్దులిస్తానుకాని కుత్తికంటు యివ్వనంది. ఎప్పుడైనా తన కుత్తికంటు పామై, ఈఅన్యాయం అళ్ళ మెడకి చుట్టుకొని కాట్లువేయదా?

ముత్యాలు దోసిట్లో కుత్తికంటుని మూసి, దాచి పదిలంగా పట్టుకుని వెడుతూంటే, ఎదురుగ వెంకిముండవచ్చి "సంతకెళ్ళలేదేంటా? నాకు పూలు తేబడద్దనా?" అని మారాం చేస్తోంది. "ఈపాలి నువ్వుచెప్పినపని సేత్తానేమో సూడరా" అంది లంచాలముండ.

తన వెంకిముండ యింత లంచాలముండ కదా, తన కుత్తికంటు తాకట్టు విడుతుందో విడదో! తాకట్టు వాకట్టయితే, తనకి పెద్దకాలం వచ్చాక వెంకిముండకేమీ పెట్టకపోతే కాలుకి చేతుకి అందివస్తుందా? ఎందుకులే! వెంకిముండ ప్రదానానికివిడిపిద్దాం—అనుకుని మళ్ళీ విడిపించగలనా అనుకొని, గొల్లుగొల్లుమని ఏడిచింది! గుండె బాదుకొని ఏడిచింది. పెద్ద చెరువంత ఏడుపు!

---

### జోహార్లు

కైకలూరు తాలూకా చిగురుకోట గ్రామస్తుడు కామ్రేడ్ అట్లూరి చంద్రపాల్ ది 12.10.45 న టైఫాయిడ్‌వల్ల మరణించారు. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘజనరల్‌బాడీసభ్యుడుగాను, కైకలూరు తాలూకా రైతుసంఘ వర్కింగుకమిటీ సభ్యుడుగాను ఉండి ప్రజాసేవలో ప్రముఖపాత్ర వహించిన యీ కామ్రేడ్ మరణానికి అత్యంత సంతాపాన్ని వెలిబుచ్చుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియపరచుచున్నాము.

### లీగుపట్ల విశ్వాసం

●

బాపట్ల తాలూకా కాకుమాను గ్రామంలోని ముస్లింలంతా 11.10.45 వ తేదీ రాత్రి 8 గంటలకు షేక్ మౌలాసాహెబ్‌గారి అధ్యక్షతక్రింద సమావేశమైరి. సభకు ముందు 60 మంది ముస్లింలు లీగు జండాను గ్రామములో ఊరేగించి ప్రతిష్ఠచేసిరి. సభలో ముస్లింలీగుయొక్క ఆశయాలనుగురించిమహమ్మద్ ఖాసిం సాహెబ్‌గారు, తదితరులు ఉపన్యసించారు. తరువాత షేకు బాద్షా సాహెబ్‌గారుఅధ్యక్షులుగ రేటూరు మస్తాన్ సాహెబ్‌గారు ఉపాధ్యక్షులుగను, షేక్ శిలార్ సాహెబ్‌గారు కార్యదర్శిగను, మరి 22 మందిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనిరి.

రానున్న యెన్నికలలో ముస్లిం లీగు అభ్యర్థులనే ఎన్నుకొనుటకు నిశ్చయించుకొనిరి.

*

### ఆంధ్రరాష్ట్రీయ నాయుడుసంఘ ద్వితీయమహాసభ మండపేటలో

ఆంధ్రరాష్ట్రీయ నాయుడుసంఘ ద్వితీయ మహాసభ తూర్పు గోదావరి జిల్లా మండపేటలో యీనెల 27, 28 తేదీలలో జరుపబడును. సభకు కొత్తపేట హైస్కూలు హెడ్మాష్టరు శ్రీగార్లంక వీరవెంకట సత్యనారాయణ, బి.ఎ. ఎల్. టి. గారు అధ్యక్షత వహించుటకు అంగీకరించినారు. సభా ప్రయత్నములు చురుకుగా సాగుచున్నవి. రాష్ట్రమందలి స్వసంఘీయులందరూ యీ మహాసభను విజయవంతంగా జరుపుటకు విశేష కృషి చేయవలెనని ప్రార్థిస్తున్నాను.

— దేరా వెంకట్రాజు,
(ఆహ్వానసంఘాధ్యక్షుడు)

---

రాష్ట్ర నిమ్న జాతుల కార్యవర్గ సమావేశం

# 'ప్రజాశక్తి' వ్యాసంపై విమర్శ

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతులసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కోనాల సూర్యప్రకాశరావుగారిలా వ్రాస్తున్నారు:

10-10-45 తేదీన "ప్రజాశక్తి" లో "నిమ్నజాతుల కార్యవర్గం" అను శీర్షికక్రింద వ్రాసిన విమర్శ సత్యదూరము. 29.9.45 తేదీని నరసాపురంలో జరిగిన కార్యనిర్వాహకవర్గ సమావేశంనాటి విషయాలను "ప్రజాశక్తి" యిష్టంవచ్చినట్లు ప్రకటించినట్లుంది.

వక్కా చినవెంకయ్యగార్ని గురించిన తీర్మాన స్వరూపం, కార్యవర్గ సభ్యులభావం, ఒకటి, "ప్రజాశక్తి" వ్రాసిందిఒకటి. అలా వ్రాసి షెడ్యూల్డుజాతుల ఫెడరేషన్‌పై ప్రజలలో ద్వేషం పుట్టించుట తప్ప వేరగుపడుట లేదు. వక్కా చినవెంకయ్యగారిని గురించి యింతవరకు చేసినది, ఇకముందు చేయ యుద్దేశించినది గ్రహించిప్రకటించితేఅందంగా వుండేదేమో. వక్కా చిన వెంకయ్యగారిని గురించి హరి, సూర్యప్రకాశరావుగార్లు మేలే, చేస్తారు. మేలే తలంచుతారు. ఆయన్ని గురించిన తీర్మానం త్రోసివేయలేదు. కేసు కోర్టులో యుండగా కొంచెం వేచియుండుట మంచిదిఅనుకొన్నారు. అదివ్యక్తులపైరుద్దుట, ప్రవర్ధమానంగాయున్న ఫెడరేషన్ పట్ల ద్వేషం కలిగించుట, కూడని పని.

షెడ్యూలుజాతుల వర్కింగు కమిటీలో కీచులాటలేదు. సమరసభావముంది. ఎప్పుడూ మంచిని గురించి ఆలోచించుట మంచిదికాని, చెరుపువెదకుట మంచిదికాదు కదా?

నిమ్నజాతులలో కమ్యూనిస్టులు పనిచేయకుండ, హరి, గోపాలకృష్ణ, సూర్యప్రకాశరావులు తీసివేయుచున్నారనుట పెద్దఅబద్ధం. కమ్యూనిస్టులను గురించి డా॥ అంబేద్కర్ గారు వ్రాసినలేఖను సమావేశంలో చదివినారు. అప్పటికి కమ్యూనిస్టులను గురించి ఎవ్వరు ఒక్కమాటైన వ్యతిరేకం చెప్పలేదు. బాపనయ్యగారు వారి పార్లమెంటరీ సెక్రటరీ పదవికి రాజీనామా యిస్తున్నాను - అంగీకరించవలె నన్నారు. నిమ్నజాతులలో పనిచేయకుండా ఎవరు వద్దంటారు? అటు కమ్యూనిస్టుపార్టీలో ఉండగా ఇటు షెడ్యూలుజాతుల ఫెడరేషన్‌లో బాధ్యతగల స్థానం మాత్రం ఇచ్చుట జరుగలేదు. అదైనా డా॥ అంబేద్కర్‌గారు వ్రాశారు. అంతేగాని హరి, గోపాలకృష్ణ, ప్రకాశరావులు వద్దనలేదే! కావలెనని, ఈప్రాంతంలోనూ ఏలూరు ప్రాంతంలోనూ కలిసి పనిచేస్తున్న సంగతి లోకం ఎరుగదా?

*

### బాపనయ్యగారి జవాబు

పై ప్రకటనకు గుంటూరు బాపనయ్యగారు (కృ. జి. వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులు) యిలా జవాబిస్తున్నారు:

సూర్యప్రకాశరావుగారి ప్రకటన నాకెంతో ఆశ్చర్యం కలిగించింది. 29 వ తేదీని నర్సాపురంలో జరిగిన వర్కింగు కమిటీ సమావేశానికి నేను స్వయంగా హాజరయాను. అక్కడ జరిగిన చర్చలపై"ప్రజాశక్తి"కి నేనిచ్చిన రిపోర్టు ఆధారంతోనే సంపాదకులు ఆవ్యాసాన్ని ప్రకటించారు.

వక్కా చినవెంకయ్యగారి కేసు కోర్టులో ఉన్నప్పుడు కొంచెం వేచియుండడం మంచిదనే ఉద్దేశంతో సానుభూతి తీర్మానాన్ని నిలుపుజేసినట్లుగా వారు వ్రాస్తున్నారు. కాని, ప్రధానవిషయ మేమిటంటే, డిప్యూటీ కలెక్టరు ఎంత చెప్పినా వినక చినవెంకయ్యగారు కొవ్వలి నిమ్నజాతులవారిని రెచ్చగొట్టినట్లు హరి, సూర్యప్రకాశరావుగారలు ఆ సమావేశంలో ఆరోపించారు. ఈ దృక్పథం ఎంత వినాశకరమో చెబుతూ నేను వాదించాను. కాని, పైవారి నాయకత్వాన తీర్మానం త్రోసివేయబడింది. ఇప్పుడు సూర్యప్రకాశరావుగారు,కోర్టులో కేసు జరుగుతున్నది గనుక వేచియుండడం మంచిదని తమఅభిప్రాయమైనట్లుగాతెలియజేస్తున్నారు. ఈవాదనే సరియైనదైతే, సానుభూతి తీర్మానాన్ని మట్టుకు ప్రచురణ కియకుండా ఆపియుండవచ్చు. అసలువిషయ మేమంటే, ఒక వర్కింగ్‌కమిటీ సభ్యుడు సవర్ణుల దౌర్జన్యానికి గురియై బాధపడుతూన్నపుడు యితర సభ్యులు కనీసం సానుభూతినైనా ప్రకటించలేదు. కొన్ని చిక్కులు తటస్థించినప్పటికీకూడావాటినివర్కింగ్‌కమిటీధైర్యంగా ఎదుర్కోవడమవసరం.

ఇక కమ్యూనిస్టుల విషయం, అంబేద్కరు వ్రాసిన జాబును పురస్కరించుకొని (19.8.45) బాధ్యతగల స్థానములనుండి కమ్యూనిస్టులను తొలగించవలసి వచ్చింది గాని, తాము మాత్రం కమ్యూనిస్టులకు వ్యతిరేకం కామని సూర్యప్రకాశరావుగారు వ్రాస్తున్నారు. కమ్యూనిస్టులతో కలిసే పనిచేయుచుంటిమని చెప్పుచున్నారు. ఈ సుహృద్భావమే సమావేశంలో కూడా కన్పడియున్నట్లయితే బాగుండేది. కాని, జరిగినదేమిటి? అంబేద్కరు జాబు వ్రాయకముందే, 29-7-45 న బెజవాడలో జరిగిన వర్కర్ల సమావేశంలో కొత్త వర్కింగ్‌కమిటీని ఎన్నుకున్నప్పుడు, నేను కమ్యూనిస్టును గనుక వర్కింగ్ కమిటీలో ఉండరాదనిఈప్రముఖులేవాదించారు. కాబట్టి, అంబేద్కరు వ్రాసిన జాబును నరసాపురం సమావేశంలో ఒకసాకుగా మాత్రమే చూపించారు. ఎందువల్లనంటే ఇట్టివిషయాలపై నిర్ణయాలుచేయుటకు అంబేద్కరుగారికెట్టి అధికారంలేదు. అఖిలభారత షెడ్యూల్డుజాతుల ఫెడరేషన్‌కు మాత్రమే అధికారం ఉంది. కొంతమంది డిక్టేటర్లచే నడుపబడు ఫాసిస్టు సంస్థలవంటిదికాదు ఫెడరేషన్. అంబేద్కర్‌గారి వ్యక్తిగతాభిప్రాయంతో వర్కింగ్ కమిటీ ఏకీభవించవచ్చు; ఏకీభవించకపోవచ్చు. ఇకముందైనా హరి,సూర్యప్రకాశరావు ప్రభృతులు ప్రజాస్వామ్య పద్ధతులవసరాన్ని గ్రహించుతారని నమ్ముచున్నాను.

[సూర్యప్రకాశరావుగారు ఆరోపించుచున్నట్లు నిమ్నజాతుల ఫెడరేషన్‌పట్ల ప్రజలలో ద్వేషం కలిగించుట మా ఉద్దేశ్యం కాదు; అది మాఆశయానికే విరుద్ధం. ఐతే కొంతమంది నాయకుల లోపాలను ఎత్తిచూపడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం. అలా చేయడంవల్ల ఉద్యమాభివృద్ధికి నష్టం కలుగకపోగా, లాభమే కలుగుతుందని మా దృఢవిశ్వాసం. ఇందుకే 10-10-45వ సంచికలో వర్కింగ్‌కమిటీచర్చలపై అవ్యాసాన్ని ప్రకటించాం - సంపాదకవర్గం.]

# కొవ్వలిలో పరిస్థితులు తిరిగి విషమిస్తున్నాయి

కొవ్వలి గ్రామ నిమ్నజాతుల ఫెడరేషన్ కార్యదర్శి యిలా వ్రాస్తున్నారు:

కొవ్వలిగ్రామంలో దెబ్బలాటలు, దౌర్జన్యాలు తిరిగిజరగకుండా మూర్తానికొకరియిద్దరు పోలీసు కానిస్టేబుల్సు నియమించ బడ్డారు కాని వారు పైకులస్థుల యిండ్లలోనే మకాంవేసి, వారి మాటలనే నమ్మి, మాకులస్థులమీద అక్రమాలు జరుపుతున్నారు.

ఉదాహరణకు అర్జయ్య, సుబ్బారావు, స్వామిదాసు అనేవారు 8.10.45 న తమ సొంతపొలములలో గడ్డికోసుకొని, పల్లవగలు మోసుకొని వస్తూంటే, మాలపల్లివద్ద వారిని అగ్రకులస్థులు ఆపి, దొంగతనంగా తమ భూములలోనిదే కోసి తెస్తున్నారని అడ్డగించి, వెంట ఉన్న పోలీసులకు వొప్పగించారు. అది తమ సొంతభూములలో కోసుకున్న గడ్డి అని ఎంత చెప్పినా, వినలేదు. వెంటనే అర్జయ్యను ఏలూరు తీసుకువెళ్ళి, పోలీసు లాకప్‌లో ఉంచారు. తరవాత విడుదల చేసి, కొవ్వలి గ్రామమునసబు వద్దకు విచారణకు పంపించారు.

వర్షాకాలంలో కూలిపనులు ఉండవుగనుక చేపలు పట్టుకొని జీవించే అలవాటు మాకులస్థులలో చాలకాలంనుంచి ఉంది. గ్రామంలోనిచెరువులకుప్రతి ఏటాచేపలపాటలుంటాయి. ఆ చెరువులనుంచి వచ్చే కాల్వలలో ఎవరైనా చేపలు పట్టుకోవచ్చు. నిరుపేదలైన నిమ్నజాతీయులు పిల్లకాల్వల భూములవద్ద చేపలు పట్టుకొని, వాటిని అమ్ముకొని జీవిస్తారు. కాని, ఈయేడు భూస్వాములు పైసౌకర్యాన్ని తొలగించ పూనుకొన్నారు. భూములవద్ద కూడా చేపలు పట్టుకొనేహక్కు పాటదారుదే నంటూ, తహసిల్దారుగారిని తీసుకొచ్చారు. తహసిల్దారుగారు కాల్వ భూములమీద అధికారం పంచాయితీది కావని, పాటదారుకు ఎట్టి హక్కులేదని, మందలించి వెళ్ళారు.

భూస్వాములు మరొఎత్తు వేశారు. చేపల కొరకు సాధారణంగా అప్పటప్పట మాములు పెడుతూ ఉంటారు. ఇది అన్ని ప్రాంతాలలోను జరుగుతూనే ఉంటుంది. కాని కొవ్వలి భూస్వాములు ఇలా మాములు పెట్టడంవల్ల తమ పొలాల్లోకి నీరు ప్రవహించడంలేదని అర్జీలు పెట్టారు. మాములు పెట్టినంత మాత్రంచేత నీటి ప్రవాహానికి ఎట్టి ఆటంకము ఉండదని అందరికీ తెలిసిన విషయమే. కాని, రివెన్యూ ఇన్‌స్పెక్టరుగారు, ఇద్దరు పోలీసులు వచ్చి, మాములు పెట్టడానికి ఎవరికీ హక్కులేదనీ, యికముందు అలా చేస్తే తగుచర్య తీసుకొంటామనీ, చెప్పారు. అమాయకులైన నిమ్నజాతులవారిచేత, ఇక మాములు వేయమని సంతకాలు, వేలుముద్రలు వేయించి తీసుకెళ్లారు.

బూసిమంగయ్య అనే ఒక నిమ్నజాతి కుటుంబీకుడు ఈయేడు ఒక చెరువులోని చేపలను పాటకుపాడి, పాటమొత్తం రు. 26 పంచాయితీబోర్డువారికి చెల్లించివేశాడు. సాధారణంగా పంచాయితీబోర్డువారు రశీదులిచ్చేఅలవాటులేదు. ఆఅలవాటుచొప్పున ఈయేడుకూడా మంగయ్యకు రశీదు యివ్వలేదు. చెరువులో చేపలను పెంచడానికి 400 కొరమేను చేపలను కొని, వేసుకున్నాడు. అవి బాగా పెరిగిఉన్నాయి. కాని, ఆచేపలు మంగయ్యకు చెందకుండా చేయడానికి ఒకతంతు జరిగింది. పాటదారు డబ్బు చెల్లించినట్లుగా రశీదు లేదు గనుక చేపలమీద అతనికెట్టి హక్కు లేదన్నారు. కర్రలతో చెరువుగట్టుమీదతయారై, చేపలన్నింటినీ పట్టించి తీసుకెళ్లారు.

కొవ్వలిలో పరిస్థితులు తిరిగి విషమరూపం దాల్చుతున్నాయి.

# భీమడోలు ఫిర్కా నిమ్న జాతి క్రైస్తవుల ప్రథమ మహాసభ

పై మహాసభ 6-10-45 తేదీన తక్కెళ్ళపాడు గ్రామంలో జరిగింది. యు. ఆర్. ఐజాక్, బి. ఏ. బి. ఇ. డి. (ఎం. ఎల్. ఎ.)గారు అధ్యక్షత వహించారు.

పడకాల సత్యానందం, ఎం. ఏ; పి. హెచ్. డి. (గుంటూరు), జె. ఇమ్మాన్యూయేల్ (గుడివాడ) రేవబండి ప్రకాశం,కొండబత్తుల ఆనందం, గారలు సభావేదిక నలంకరించారు. దాదాపు 1200 మంది పేద ఆది ఆంధ్ర క్రైస్తవులు 20 గ్రామాలనుంచిప్రేక్షకులుగా వచ్చారు. క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి:

1 మిత్రమండలి విజయానికి ఎక్కువగా తోడ్పడిన నిమ్నజాతులవారు తమ యిండ్లకు తిరిగివస్తున్నారు. వారిలో చదువుకున్న వారికి ఉద్యోగములు, ఇతరులకు బంజరుభూములు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

2. ప్రతి తాలూకాలోను ఒక ప్రాథమికోన్నత బోర్డింగ్ పాఠశాలను ఏర్పరచాలి.

3. ప్రతి గ్రామంలో నిర్బంధ ప్రాథమిక విద్య, మధ్యాహ్నంపూట ఉచిత భోజనం ఏర్పాటు చేయాలి.

4. ప్రతి పల్లెలోను వయోజన విద్యాసౌకర్యం కల్పించాలి.

5. నిమ్నజాతుల వారందరికీ ఒక్కొక్కనికి 5 యకరాల చొప్పున బంజరుభూమి అమ్ముకునేహక్కులేకుండా ఉచితంగాఇవ్వాలి.

నిమ్నజాతుల వారికి నివేశన స్థలాలు, మంచినీటిబావులు, రహదారులు, చనిపోయిన సైనికుల కుటుంబాలకు ధన సహాయం - మొదలైన విషయాలపై మరికొన్ని తీర్మానములామోదింప బడ్డాయి.

తర్వాత శ్రీ ప్రకాశరావుగారు కొవ్వలి నిమ్నజాతులవారు తమహక్కులకై సాగించే పోరాటానికి చేయూత నివ్వమని ప్రబోధిస్తూ ఉపన్యసించారు

ఏలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అన్నే వెంకటేశ్వరరావుగారు మహాసభను అభినందిస్తూ మాట్లాడారు. రాత్రి 1 గంట మొదలు తెల్లవారుఝాము 4½ గంటలవరకు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలతో మహాసభ ముగిసింది.

# చంద్రమౌళిగారికి న్యాయపతివారి లేఖ

## కేంద్ర శాసనసభకు నారాయణమూర్తిగారిని నిలబెట్టిన దెందుకు?



Camp. Bezwada, 4/10/45

మొదటి పుట

బెజవాడనుంచి 4-10-45 న న్యాయపతి నారాయణమూర్తిగారు, కల్లూరి చంద్రమౌళిగారికి రాసిన లేఖను ఉన్నది ఉన్నట్లుగా యీ క్రింది ప్రచురిస్తున్నాం. తనను కేంద్రశాసనసభకు నిలబెట్టితే "కాంగ్రెసు అంతశ్శత్రువుల (ఆ జాబు రాసిన నాటికి కమ్యూనిస్టులు కాంగ్రెసునుంచి రాజీనామా ఇవ్వలేదు.) నిర్మూలనమును ఏవిధంగా చేయగలనో మీరే చూడగలరు," అని రాశారు. ఈ హామీని పురస్కరించుకొని, రాష్ట్ర కాంగ్రెసుకమిటీ కార్యనిర్వాహకవర్గంవారు బెజవాడలో సమావేశమైనప్పుడు నారాయణమూర్తిగారిని కేంద్రశాసనసభకు అభ్యర్థిగా నిలబెట్టారు. దీనిఅర్థం ఏమిటి? ఎంత ఎక్కువగా కమ్యూనిస్టు వ్యతిరేకి ఐతే, కాంగ్రెసు అభ్యర్థిగా సెలెక్టు చేయబడ్డానికి అన్ని ఎక్కువ అవకాశాలున్నాయన్న మాట.



POST CARD

ADDRESS ONLY

INDIA POSTAGE

Kalluri Chandramouli
(Ex. M.L.A) Etc
President, Congress Committee
Etc
TENALI
(Guntur Dt)

రెండవ పుట

## ఆంధ్ర రాష్ట్ర ట్రేడుయూనియన్ కౌన్సిల్ జనరల్‌బాడీ

పై జనరల్‌బాడీ సమావేశం అక్టోబరు 26, 27, 28 వ తేదీలలో జరుగుతుందని లోగడప్రకటించాం. కాని కారణాంతరాలవల్ల ఆ తేదీలను మార్పుచేయవలసివచ్చింది. నవంబరు 9,10,11 తేదీలలో పై సమావేశం బెజవాడలో జరుగుతుంది.

పిల్లలమర్రి వెంకటేశ్వర్లు,
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర ట్రేడుయూనియన్ కౌన్సిల్
బెజవాడ.

★

## ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ యువజనసంఘ కార్యనిర్వాహక వర్గము

అక్టోబరు 29 వ తేదీ మధ్యాహ్నం - రాజమండ్రిలో కంబాలచెరువుకు సమీపమునయున్న ఆదియాంధ్ర బోర్డింగు హోమునందు పైసంఘ సమావేశం జరుగును. వి. బాలకృష్ణగారు అధ్యక్షత వహించెదరు.

చర్చనీయాంశములు:

1. బాబాసాహేబ్ అంబేద్కరు ఆంధ్రదేశ సంచారము.
2. రాబోవు అసెంబ్లీ ఎన్నికలు
3. యువజన సంఘాభివృద్ధి తదితర సమస్యలు సభలో చర్చించబడును. నిమ్నజాతీయ యువజన సభ్యులంతా తప్పక దయచేయ గోరుచున్నాము.

షరా:- సభ్యులకు భోజనవసతులుఏర్పాటు చేయ బడును.

వి. నాగేశ్వరరావు.
సహాయ కార్యదర్శి
వంగిడిగూడెం.

## సభ్యత్వమును గడువులో పూర్తిచేయాలి

క్రిందటి కృష్ణాజిల్లా యువజనసంఘ జనరల్‌బాడీలో నవంబరునాటికి12000 నూతనసభ్యత్వం చేర్పించుటకు వివిధ తాలూకా సంఘాలు కోటాలు తీసుకొన్నవి. ఆకోటాలను నవంబరు 1 వ తేదీనాటికే పూర్తిచేయవలసినదిగా గ్రామ సంఘాలకు గుర్తుచేస్తున్నాను.

తాలూకాసంఘ ఆటల పోటీలు నవంబరు 15 తేదీలోగా జరుగుతాయి. నవంబరు 20 నుండి 24 వ తేదీ లోగా జిల్లా మహాసభ ఆటలపోటీలు జరుగుతాయి. యీ కార్యక్రమమునుగూడా దృష్టిలో ఉంచుకొని గడువులోగా సభ్యత్వమును చేర్పించుట పూర్తిగావాలి.

జిల్లా యువజనసంఘ వర్కింగుకమిటీ మీటింగు బెజవాడలో యీనెల 26, 27 తేదీలలో జరుగుతుంది. (మధ్యాహ్నం12 గంటలనుండి) రిపోర్టులూ, సభ్యత్వరుసుం తీసుకొని, ఇదేనోటీసుగా భావించిరావలసినదిగా కోరుచున్నాను.

—తాతినేని సూర్యప్రకాశరావు

## సవరణ

క్రిందటి సంచికలో ఎన్నికల విధానాన్ని గూర్చి కామ్రేడ్ జోషీ యిచ్చిన ప్రకటనను తర్జుమాచేయడంలో ఒక పొరబాటు వచ్చింది.

"నిమ్నజాతులవారికి ప్రత్యేకించబడినట్టి, కమ్యూనిస్టులు పోటీ చేయనట్టి, సాధారణ నియోజకవర్గాలలో మేం కాంగ్రెసు అభ్యర్థులనే బలపరుస్తాం" అనిఉంది. "బడినట్టి" అనుటకు బదులు "బడనట్టి" అని ఉండాలి పాఠకులు ఈ సవరణను గుర్తించగోరెదము.

---

(12 వ పేజీ తరువాయి)

# పచ్చి అబద్ధాలు ప్రజాహృదయ చూరగొనవు

పట్టాభిగారు తన కొత్త ఉత్తరువులను వాలంటీర్లు పాటించడంవల్లనే కమ్యూనిస్టుల దౌర్జన్యం యీ మధ్య తగ్గిందంటూ ప్రకాశంగా పలికారు. కాని, పార్టీ సభ్యులందర్లో కమ్యూనిస్టుల కియబడిన సూచన లెట్టివో వారికి తెలియపరచుకుంటాను. రాష్ట్ర పార్టీ సర్క్యులర్ నెం. 9 లో యిలా ఉంది:

"రంగా కాశేశ్వరరావులకు (ఇప్పుడు పట్టాభి, ప్రకాశం గారలకు కూడా-రచయిత) దెబ్బలాటలను రెచ్చగొట్టే అవకాశం యివ్వరాదు. వారుచేసే అవకతవక చర్యలను ప్రజల్లో బట్టబయలు చేయాలి. వారి చర్యలు కాంగ్రెసు సాంప్రదాయాలకు, సభ్యతకు ఎలా విరుద్ధమైనవో రుజువు చేయాలి. బూతులు తిట్టడం, వెంగమ్మ నాటకాన్ని ప్రోత్సహించడాన్ని ప్రజలే అసహ్యించుకునేలా చేయాలి. చేసేవాళ్ళు సిగ్గుపడేలా చేయాలి. అంతేగాని దెబ్బలాటలకు తావివ్వరాదు. అప్పుడే, మన ఉద్యమ విస్తరణను అరికట్టాలని, గ్రామాలను చీల్చాలని, ప్రయత్నించే రంగా - కాశేశ్వరరావుల ఎత్తువిఫలమవుతుంది.ఐతేప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు, మైనారిటీలయిన నిమ్నజాతులపైన దౌర్జన్యం జరుగుతున్నప్పుడు పార్టీకామ్రేడ్స్ పీడితుల తరఫున నిలబడాలి; రక్షించాలి. ఉదాహరణకు జమీందారు రైతులపై దౌర్జన్యం చేస్తుంటే, తగవు వస్తుందనే జంకుతో ఊరుకొన కూడదు. రైతులహక్కులను కాపాడాలి. అదేవిధంగా పైతరగతుల దౌర్జన్యాన్ని అరికట్టాలి. మనం చేస్తున్న ప్రజాసేవవల్ల నష్టపడే దొంగవ్యాపారులు, రౌడీలు మన ఆఫీసుల మీదికి దాడి వస్తే, వ్యక్తిగత కమ్యూనిస్టుల పైకి వస్తే, కామ్రేడ్స్ నిలబడి ఆత్మరక్షణ చేసుకోవాలి"

కమ్యూనిస్టులు మొదటినుంచీ యీపంథానే అనుసరించి పనిచేస్తున్నారు. కనుకనే ఘర్షణలు, దెబ్బలాటలు ఇంత తక్కువ సంఖ్యలో జరుగుతున్నాయి. కాంగ్రెసు నాయకులు తమ గుడ్డి ఆవేశాన్ని కట్టిపెట్టి, స్వార్థపరులయిన ప్రజా వ్యతిరేకులకు ప్రోత్సాహమీయకుండా ఉంటే, ఇవికూడాజరిగియుండేవికావు ఇలాగే ముందు ముందు కూడా ప్రోత్సాహం ఇస్తేకమ్యూనిస్టులం కూడా సిద్ధంగానేఉన్నాం.

### కమ్యూనిస్టులకు వచ్చే డబ్బు

పట్టాభిగారు గుండుగొలను సభలోనే మరొక విసురు విసిరారు. "వారు (కమ్యూనిస్టులు) ప్రభుత్వంవద్ద ధనసహాయం తీసుకొని మితవాదులు చేసినట్లుగా ప్రభుత్వ కార్యాలు నెరవేర్చారు." (ఆంధ్ర పత్రిక 17-10-45)

కమ్యూనిస్టులకు ధనం యెక్కణ్ణుంచి వస్తోందో తెలుసుకోవాలంటే, వారు పనిచేసే గ్రామాల్లోను, వారి స్వగ్రామాల్లోను, దర్యాప్తుచేస్తే తెలుస్తుంది. పట్టాభిగారివలె మాకు ఇన్స్యూరెన్సు కంపెనీలు, బ్యాంకులు లేవు. సామాన్య ప్రజలనుంచీ, పార్టీ సభ్యులనుంచీ మాత్రమే వసూలు చేయగల్గుతున్నాం.తెలుసుకోవాలంటే, "ప్రజాశక్తి" సంచిక లొకసారి తిరగవేస్తే తెలుస్తుంది. ఈ నిందనుగూర్చి గాంధీజీ - జోషీగారల మధ్య నడిచినఉత్తర ప్రత్యుత్తరాలలో గాంధీజీయే ఇలా రాశారు:

"మీ జవాబు నాకు పూర్తిగా సంతృప్తిని కలిగించింది. మీకు వచ్చే ధనసహాయాన్ని గురించి యిక ఎప్పుడూ మిమ్మల్నిరుజువులడగను."

కాని, డాక్టరుగారికి మహాత్ముని అభిప్రాయం కూడా నమ్మరాదని తోచింది; ఒకరాజకీయపార్టీ పాలసీని రాజకీయంగా విమర్శించలేక, బొకబారు నినాదాలతో వోట్లు సంపాదింప జూచుట వ్యర్థ ప్రయత్నం సుమండీ పట్టాభిగారూ; పచ్చిఅబద్ధాలతో ప్రజాహృదయాన్నెవరూ చూరగొనలేరు.

### నిడదవోలు సభలో చెప్పు ఉదంతం

పచ్చిఅబద్ధాల విషయంలో కళా వెంకట్రావుగారుకూడా పట్టాభిగారికేమీ తీసిపోరు.

ఈమధ్య 1-10-45 న నిడదవోలులో ఒక బహిరంగసభ జరిగింది. కొందరు ముస్లింలు కూడా సభకు వచ్చారు. పాకిస్తానంటే జిన్నాకే తెలియదని హేళనగా ఒకరు ఉపన్యసిస్తూంటే, ముస్తాఫా అనే ఒక ముస్లిం లేచి, "జిన్నాకు తెలియకపోతే తమరు సెలవియ్యండ"ని అడిగారు. కళా వెంకట్రావుగారు లేచి, ఇంతకంటె చెప్పేదేమీలేదని జవాబు చెప్పారు. "తెలియపరచకపోతే, మాకెలా తెలుస్తుంది? చెప్పండి" అని ముస్లిం మళ్లా ప్రశ్నించారు. "షటప్"(నోరుముయ్)అనిఒకరు వేదికపైనుంచిముస్లిం నుద్దేశించి గద్దిమారు. సభలో గందరగోళంప్రారంభమైందిదీన్ని కమ్యూనిస్టువ్యతిరేకులు అదనుగా తీసుకున్నారు. ఉపన్యాస వేదికవద్దకు ఒక కాలిజోడును ఎవరోతీసుకువెళ్ళి వెంకట్రావుగారికిచ్చారు. వెంకట్రావుగారది పుచ్చుకొని, లేచి నిలబడి, సభాధ్యక్షునిపై ఆజోడు విసరబడిందని ప్రకటించారు. ఎవరు విసరారో చెప్పమని సభికుల్ని అడిగారు. ఎవరూ చెప్పలేకపోయారు. ఏ ఒక్కరూ జోడు విసరుట గాని, అది బల్లపైపడుటగాని, జరగలేదు. ఆ జోడు తల్లావగడ నారాయణమూర్తిగారిది (కాంగ్రెసు), కాశీపట్నం కొండయ్యగారు, సర్వోత్తమరాయుడుగారు, నారాయణమూర్తిగారు వగైరాలు వేదికకు రెండుగజాల దూరంలోనే కూర్చున్నారు. నారాయణమూర్తిగారు తమ కాలిజోళ్ళను ఒక అడుగు ముందుగా ఉంచి, కూర్చున్నారు. అందులో ఒకటి మాయమై, కళా వెంకట్రావుగారి చేతిలోపడింది. నారాయణమూర్తిగారు గందరగోళం కొంచెం తగ్గాక, లేచి "ఆ జోడు నాది; నాకు యిప్పించండి" అని

వారంతా ... పత్రికలో ... ట్రావుగారు మద్రాసు ... చేస్తూ, ... కమ్యూనిస్టు ... చెప్పు విసిరారంటూ నీచమైన ఆ... చేశారు. ఇలాంటి ఆరోపణ వల్ల తమ గొయ్యి తామే తవ్వుకుంటున్నారని వెంకట్రావుగారు తెలుసుకోవాలి. హిట్లరు కూడా యిలాగే 1933లో రీచ్‌స్టాగ్ భవనానికి నిప్పంటించి, కమ్యూనిస్టులే అంటించారని ఆరోపించాడు. ఆసాకుతో వేలకొద్దీ కమ్యూనిస్టుల్ని కాన్‌సెన్‌ట్రేషన్ క్యాంపులలో పెట్టించాడు. కాని, హిట్లరు పతనమయాడు. పతనంకాక తప్పదు, యిలాంటి తుచ్ఛపు చర్యలు చేసేవారంతా.

### కారుకూతలు

వీటన్నింటినీ మించిపున్నాయి అన్నాప్రగడ కామేశ్వరరావు కూసిన కారుకూతలు. బాపట్లలో గాంధీజయంతి ఉత్సవంనాడు ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ఆ పెద్దు యిలా ప్రేలేరు:

"క్రిస్టియన్ మతంలో చేర్చుకునే విధంగా కమ్యూనిస్టులు చక్కని పిల్లలను చూసి, పార్టీలో చేర్చుకుంటారు. కమ్యూనిస్టుల బారి నుండి మీతల్లుల్నీ, మీ చెల్లెండ్రనూ, భార్యలనూ, కాపాడుకోండి. కమ్యూనిస్టులకు నీతి నియమాలు లేవు."

ఈ బజారు కూతల్నే కాశేశ్వరరావు గాంధీజీకి రాసిన లేఖల్లో కూడా కూసినప్పుడు, బులాభాయి దేశాయి గాంధీజీ - జోషీల కోర్కె ప్రకారం విచారణచేసి, ఒక తీర్పు చెప్పారు. అందులో యిలా ఉంది:

> "మొదటి రెండు ఆరోపణలు (రెండవది స్త్రీ పురుష సంబంధాలలో కమ్యూనిస్టులు అరాజకంగా మెలగుతారనేది) వెల్లూరు జైలులో బయటపడ్డాయనీ, ఎక్కడో ఒకచోట జరిగాయనీ, చెప్పడం తప్ప వాటికి ఎట్టిఆధారమూ లేదు. వాటిలో దేనినీబలపరచడానికి తగిన కారణంకనపడదు. నేను బొంబాయిలో కమ్యూనిస్టుల నెరుగుదును. వారిని స్వయంగా చూచాను. వారి ప్రవర్తన, పైరెండు ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని రుజువు చేస్తుంది."

నోట్లోనాలుక ఉందికదా అని, సభ్యత - అసభ్యత అనేవిచక్షణను విడిచిపెట్టి, మరొక రాజకీయ పక్షానికి చెందినవారిపై ఏవాతి నీచమైన ఆరోపణలు చేయడం, అలాచేసేవారిని రాష్ట్రకమిటీలకు సభ్యులుగా తీసుకోవడము చూస్తే కాంగ్రెసు సంస్థ — వేలకొద్దీ స్త్రీలను స్వాతంత్ర్య సమరంలో సమీకరించ కలిగిన కాంగ్రెసు సంస్థ—ఎంత మలినమవుతూందో బోధపడగలదు. ఇలాంటి వ్యక్తుల్ని ప్రచారానికి వేస్తే, కాంగ్రెసుకు వోట్లు ఎలాగూరావు సంస్థమాత్రం మట్టిపాలౌతుంది. అదిదేశానికంతకూవిచారకరమైనసంగతి. ఇదిమాత్రం ఒకసారి ఆలోచించవలసిందిగా పట్టాభిగారినీ, ప్రకాశం పంతులుగారినీ, కోరుతున్నాను.

# అక్టోబరు 31 వ తేదీ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ దినోత్సవం

అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెస్ 25 సంవత్సరాల క్రిందట సుప్రసిద్ధ జాతీయ నాయకులగు లాలా లజపతిరాయిగారి అధ్యక్షతను స్థాపించబడింది.

గత యూరప్ సంగ్రామం అయిన తరువాత కార్మికవర్గాన్ని ఎదుర్కొనిన నిరుద్యోగ పెనుభూతం జీతాలకొరత మొదలగు క్లిష్టసమస్యను పరిష్కారం చేసుకొని, యజమానుల దాడినుండి కార్మికవర్గాన్ని కాపాడే మహోన్నత సంకల్పంతో యీ మహాసస్థ ఆ రోజులలో స్థాపించబడింది.

నాటినుంచి నేటివరకు కూడ అనేక పోరాటాలు నడిపింది. 1920 సంవత్సరంలోనే 15 లక్షల మంది కార్మికులు సమ్మెలలో పాల్గొన్నారు. 1921 సంవత్సరంలో 6 లక్షలమంది కార్మికులు సమ్మెలలో పాల్గొన్నారు. ఈ సమ్మెల ఉధృతాన్ని గుర్తించి ప్రభుత్వం అనేక కమిటీలను నియమించవలసివచ్చింది. అనేక శాసనాలను తయారు చేయవలసి వచ్చింది.

కాని, కార్మికోద్యమ ఉధృతాన్ని అరికట్టు తలంపుతో ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టింది.

అనేక తీవ్ర రాజకీయ భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, ఈ యుద్ధకాలంలో ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో ఐక్యతను కాపాడగల్గాం. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కృషి వలననే కార్మికులు కొంతవరకు కరువుభత్యం సంపాదించ గల్గారు.

యుద్ధం పూర్తి అయింది. కార్మికులను నిరుద్యోగ పెనుభూతం కబళించ సిద్ధపడుతున్నది. ధరల పెరుగుదల ననుసరించి కరువుభత్యం యివ్వకపోయినప్పటికి, యుద్ధం ముగిసిందనే సాకుతో కార్మికుల కరువుభత్యంఅపహరింప తహతహ లాడుచున్నారు పెట్టుబడిదారులు.

యెన్ని రాజకీయవిభేదాలున్నప్పటికి కార్మికోద్యమంలో ఐక్యత అత్యవసరం. లేనిచో మనసమస్యలనుపరిష్కారంచేసుకొనజాలం.

ప్రభుత్వం, యజమానులు కూడ పనివారలను తీసివేయుట ప్రారంభించారు. మొత్తం 50 లక్షలమంది కార్మికులు నిరుద్యోగానికి గురి కాబోతున్నారు.

రైల్వేలో 3 లక్షల మందిని తగ్గింప ఆయత్తపడుతున్నారు. విశాఖ సింధియా షిపుయార్డులో సుమారు 700 మందిని తగ్గింప సంకల్పించినారు. విశాఖ హార్బరులో కూడ పనివారలను తగ్గించుటకు పూనుకున్నారు. ఈ నిరుద్యోగ పెనుభూతాన్ని ప్రతిఘటించుటకు రైల్వేకార్మికులు సమ్మెచేయ సిద్ధపడవలసివచ్చింది. ఈ పరిస్థితులలో మనం ట్రేడ్ యూనియన్ దినోత్సవం జరుపబోతున్నాం. ఆ రోజున బహిరంగసభలు, ప్రదర్శనాలు జరిపి జీతాలను తగ్గించు ప్రయత్నాలను, పనివారలను తీసివేయు ప్రయత్నాలను ప్రతిఘటించవలెనని కోరుచున్నాను

పిల్లలమర్రి వెంకటేశ్వర్లు,
ప్రధానకార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్, బెజవాడ.

# ర్యుద్ధాన్ని రెచ్చగొడుతున్నారు కాంగ్రెసునాయకులు

●

కంభంపాటి సత్యనారాయణ

★

ఎన్నికలు దగ్గరకొస్తూన్నకొద్దీ, 'ఆంధ్ర కాంగ్రెసునాయకుల ఉపన్యాసాలు శృతిమించి రాగాన పడుతున్నాయి. ప్రకాశంపంతులు గారు జైలులోనుంచి విడుదలైన వెంటనే పత్రికలకొక ప్రకటన చేశారు. కమ్యూనిస్టులు ప్రజల బుర్రలు బద్దలుకొడుతున్నారంటూ బాధ్యతారహితంగా ఒక విసురు విసిరారు. వారి చర్యలను విచారించడానికని, వివిధ జిల్లాలలో తమ అనుచరబృందంలోనే కొందరిని విచారణకమిటీలలో వేశారు. డాక్టరు పట్టాభిగారు కూడా విడుదలై వచ్చినవెంటనే అహింసాసూత్రానికొక విపరీత భాష్యం చెప్పనారంభించారు. అహింసావిధానం బ్రిటిష్ ప్రభుత్వంమీదనే గాని, కమ్యూనిస్టులమీద కాదంటూ బందరుసభలో ఉపన్యసించారు. కమ్యూనిస్టులు దౌర్జన్యం చేస్తున్నారంటూ, కాంగ్రెసు వాలంటీర్లు కర్రలతోవెళ్ళి వాళ్ళను ఎదుర్కోమన్నారు. ఈనెల 10వ తేదీని ఏలూరు తాలూకా గుండుగొలను గ్రామంలో అదేధోరణిలో ఉపన్యసించారు. పట్టాభిగారు, వారు కమ్యూనిస్టుల్ని ఉద్దేశిస్తూ యిలా సెలవిచ్చారు:

> "కాంగ్రెసు వారంతా హింసించిన వారిని తిరిగి హింసించరాదనే సత్యాగ్రహ విధాన మవలంబించడంచూచి, ఆ విధానం యొక్క లాభాన్ని ఉపయోగించుకోవడం ప్రారంభించారు. ఇంతలో నేను జైలునుండి వచ్చాను. ఈ విషయాలన్నీ తెలుసుకొని, కాంగ్రెసు వాలంటీర్లు కూడా తమతో కర్రలు ఉంచుకోవచ్చునని, సత్యాగ్రహాయుధం స్వరాజ్య సంపాదనకై బ్రిటిష్ ప్రభుత్వంమీద ఉపయోగించవలసిన ఆయుధంగాని, మనవాళ్ళే గవర్నమెంటుతో చేరి మనలను బాదగొట్ట ప్రయత్నిస్తే, ఆత్మరక్షణ చేసుకోవడం తప్పుకాదని, స్పష్టంగా చెప్పాను తరవాత ప్రకాశం పంతులు గారు కూడా జైలునుండి వచ్చారు; వారూ కమ్యూనిస్టులచర్యలను మరింత గట్టిగా మందలించారు. దాంతో వారి దౌష్ట్యం కొంతవరకుతగ్గింది."(ఆంధ్ర పత్రిక, అక్టోబరు 17).

## నీచమైన ఆరోపణ

మొదటి విషయం, కమ్యూనిస్టులు ప్రజల మీద దౌర్జన్యం చేస్తున్నారనే ఆరోపణ ఎంత నీచమైనదో, ఎంత నిరాధారమైనదో, కమ్యూనిస్టులు పనిచేస్తున్న ప్రాంతాల్లో, వారి యాజమాన్యం క్రింద జరిగే మహాసభలే తార్కాణం. బుర్రలు బద్దలుకొట్టేవారి సభలకు వేలాదిగా ప్రజలు వస్తారంటే, పట్టాభిగారి బుద్ధి, ప్రకాశంగారిబుర్ర దేనితో చేయబడిందో పాఠకులే ఊహించుకొనగలరు. కాంగ్రెసు బురఖాలు తగిలించుకొని, దొంగ వ్యాపారం సాగించే ప్రజాపీడకుల్ని, జమీందారీ తొత్తుల్ని, గ్రామ పెత్తందార్లని ప్రజలు ఏవగించుకొంటున్నారు. వారి అక్రమాల నెదుర్కొంటున్నారు. ప్రజాద్రోహులకు — ప్రజలకు మధ్య జరిగేపోరాటాలలో కమ్యూనిస్టులు ధైర్యంగా ప్రజలముందుండినాయకత్వం వహిస్తున్నారు. ఇందుకు మేం గర్విస్తున్నాం; ఈ పోరాటాలలో వచ్చే ఘర్షణలు, దెబ్బలాటలు కాంగ్రెసు - కమ్యూనిస్టుల మధ్య వచ్చే వాటినిగా చిత్రించడం హేయమైన పని. ధైర్యంఉంటే, ప్రజాభిమానం ఉంటే, ప్రజాద్రోహుల కాంగ్రెసు బురఖాలను విప్పిపెట్టాలి. లేకుంటే, ఊరుకోవాలి. అంతేగాని, కమ్యూనిస్టులు ప్రజలమీద, కాంగ్రెసు వారిమీద, దౌర్జన్యం చేస్తున్నారని బుకాయించడం దొంగవ్యాపారస్తుల్ని, రైతాంగ శత్రువుల్ని వెనకేసుకు రావడంకాక మరేమవుతుంది?

## వక్ర భాష్యాలు

ఇక అహింసా సిద్ధాంతం సంగతి. దీన్ని ఒక పరమోత్కృష్టమైన జీవితాశయంగా గాంధీజీ పెట్టుకొని ప్రచారం చేస్తున్నారు. ఆచరణలో తానింకా పరిపూర్ణ దశను చేరలేకున్నానని విచారిస్తున్నారు. ఈ ఆయుధంతో ఎంత దుర్మార్గ శత్రువునైనా ఓడించ గల్గుతామని ఘోషిస్తున్నారు. అట్టి అహింసా సిద్ధాంతానికి భాష్యకారుడని పేరు మోసిన పట్టాభి గారు, కమ్యూనిస్టుల విషయంలో మాత్రము హింసను ఉపయోగించవచ్చునని లైసెన్సు యిస్తున్నారు! ఒక్క బ్రిటిష్ ప్రభుత్వం మీదేనట అహింసా పద్ధతి! ఔనుమరి, బ్రిటిష్ ప్రభుత్వానికి తుపాకులు, మరఫిరంగులు వున్నాయి. అవి కమ్యూనిస్టులకులేవు! అందువల్ల కమ్యూనిస్టులను సుఖంగా ఓడించడానికి హింసాపద్ధతినిచేబట్టవచ్చు! ఇంతేగా పట్టాభిగారి కొత్తభాష్యం! ప్రభుత్వంయొక్క ఆయుధబలం అంటే హడల్; కమ్యూనిస్టుల పట్ల మేకపోతు గాంభీర్యం! ఇంతకంటేవేరే అర్థం నాకు కనబడలేదు. డాక్టరుగారి కొత్త భాష్యంలో, గాంధీ మహాత్ముని ఉన్నత ఆశయం ఈ భాష్యకర్త చేతులలో ఎంత మలినమవుతోంది!

కమ్యూనిస్టు వ్యతిరేకులలోనే యిది ఆశ్చర్యాన్ని కలిగించింది. ఉదాహరణకు "ఫ్రీ ప్రెస్ జర్నల్" (బొంబాయి) క్రిందివిధంగా సంపాదకీయంలో రాసింది:

> "కమ్యూనిస్టులు రెచ్చగొడుతూన్న మాట నిజమే. కాని వారెంత రెచ్చగొడుతూన్నా, భారతీయులమీద భారతీయులు దౌర్జన్యం చేయవచ్చుననడానికి కారణం కనపడదు. రాబోయే ఎన్నికలలో ఉద్రేకాలు యింకా హెచ్చుతాయి. త్వరలో యీవిషయం మీద స్పష్టీకరణ అవసరం. ఇలాంటి వ్యాఖ్యానాన్ని ఖండించడంఅవసరం."

కాంగ్రెసు ఇంతవరకూ అవలంబిస్తూ వచ్చిన అహింసాసిద్ధాంతాన్ని డాక్టరు పట్టాభి మార్చదలచుకున్నట్లు కనబడుతోందనీ, అందువల్ల గాంధీజీ వెంటనే తన అభిప్రాయాన్ని తెలియజేయవలసిందనీ కోరింది. "ఫ్రీ ప్రెస్ జర్నల్"

## గూడూరులో కాంగ్రెసు పేరిట రౌడీ చర్యలు

పట్టాభి, ప్రకాశంగారల ఈవిపరీత వ్యాఖ్యానాలు ఎక్కడికి దారితీస్తాయో చూడండి. మా గూడూరు విలేఖరి పంపిన ఒక రిపోర్టును క్రింద ఉదహరిస్తున్నాను.

"ఇటీవల గూడూరు సభలో ప్రకాశం గారు మాట్లాడుతూ, అవసరమైతే కమ్యూనిస్టులపైన ఆయుధప్రయోగం చేయవచ్చునన్నారు. దానితో కమ్యూనిస్టు వ్యతిరేకులకు చక్కని అవకాశం దొరికింది. కాంగ్రెసుపేరిట దౌర్జన్యాలు ప్రారంభమైనాయి కమ్యూనిస్టులమీద. రౌడీలకు మంచి ప్రోత్సాహం యివ్వబడింది. కాంగ్రెసు జెండాక్రింద, కాంగ్రెసుపేరుతో, దౌర్జన్యాలు జరుగుతూంటే, స్థానిక కాంగ్రెసువాదులైన గుర్రేటి సుబ్రహ్మణ్యం, వి. ఎల్. సాంబశివరావు, ఉన్నీరు రమణయ్య గారలు ఈ చర్యలను ఖండించుటకు బదులు రౌడీలకు మద్దతు యిస్తున్నారు.

"మొన్న 16 వ తేదీని (దసరా ఉత్సవాలు) మైకా కార్మికులు వినోదంగా 'మోడీ' వేయాలనుకున్నారు. ఊరంతా దండోరా వేయించారు. 'మోడీ' ప్రారంభమైంది. 50 మంది రౌడీలు యిది తెలుసుకొని, దాన్ని భగ్నం చేయడానికి పూనుకున్నారు. కాంగ్రెస్ జెండాలు కట్టిన బాణాకర్రలు గాలిలోప్రేల్చు తుపాకులు తీసుకొని "గాంధీకి జై" "కాంగ్రెసుకీ జై" అంటూ వచ్చారు. కమ్యూనిస్టులు నశించాలని, కూలీ సంఘం నశించాలని నినాదాలు చేశారు. అప్పుడు కార్మికులు ఏమాత్రం రెచ్చిపోలేదు శాంతంగా వారిని ఒకరు ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ద్రోహులెలా అయారని అడిగారు. దానికి జవాబుగా, కూలీలకు ఎక్కువకూలీ కోరడం తప్పుకాదా అన్నారు. ఈ జవాబుతో, ఎవరు కార్మిక ద్రోహులో అంతాగ్రహించగలిగారు. అక్కడ పోగైన 200 మంది కార్మికుల్ని చూచి, రౌడీలు వెనుకకుదిరిగి వెళ్లారు.

"17 వ తేదీ సాయంత్రం మరొక ఘటన జరిగింది. ఆ రోజు దసరా ఆఖరు. కలశాలు ఎత్తేరోజు. రౌడీముఠా కార్మికసంఘ కార్యాలయం మీదికి, కార్మికనాయకుల ఇండ్లపైకి వచ్చారు. ఇంతలో కామ్రేడ్స్ రక్షణకు 400 మంది కార్మికులువచ్చారు. రౌడీముఠాకు చేతులు చల్లబడ్డాయి. కాంగ్రెసు పేరుతో జరిగే ఈ ఘటనలు చూచి, కాంగ్రెసు ఎంత దిగజారిపోయిందిరా! అని ప్రజాసామాన్యం విస్తుపోయారు. బీద-బిక్కికి శక్తికొలదిగా సహాయంచేసే కమ్యూనిస్టులను తిడుతున్నారే, కొడుతున్నారే! అని అసహ్యించుకొంటున్నారు. కార్మికులు ముందుకువచ్చి, తమ ప్రాణాలనైనా ఒడ్డి కమ్యూనిస్టుల్ని రక్షిస్తామని బద్ధకంకణులై ఉన్నారు...."

(మిగతా 11 వ పేజీలో)

### వైస్రాయి గారడీ



తగువులాడుకునే వారందరినీ తన ఉచ్చులో బిగించదలచుకున్నాడు

— "డాన్" పత్రిక (ముస్లింలీగ్) నుంచి

Editor : M. Chandrasekhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada

# END OF ISSUE